ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
ప్రభాత వార్త
మంగళవారం 04, జులై 2023 16 పేజీలు


9లో...

# వైభవోపేతంగా దమ్మక్క సేవా యాత్ర

-ఆకట్టుకున్న గిరిజనుల సాంస్కృతిక నృత్యాలు





# ఆ మాటకు.. కట్టుబడి ఉన్నాం

## జిల్లాలో ఒక్క బీఆర్ఎస్ ఎమ్మెల్యేను కూడా అసెంబ్లీ గేట్ తాకనివ్వం

తెలంగాణలో ఆ పార్టీని బొందపెట్టి తీరుతాం

కేంద్రంలోనూ కాంగ్రెస్‌కే అధికారం

జన గర్జన సభను కట్టడి చేయాలన్న బీఆర్ఎస్ కుట్రలు ఫలించలేదు

భారీగా తరలివచ్చిన ప్రజానికానికి కృతజ్ఞతలు

కాంగ్రెస్ నేత పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఒక్క బీఆర్ఎస్ ఎమ్మెల్యేను కూడా అసెంబ్లీ గేటు తాకనివ్వబోమన్న మాటకు కట్టుబడి ఉన్నామని మాజీ ఎంపీ, కాంగ్రెస్ నేత పొంగులేటి శ్రీనివాసరెడ్డి పునరుద్ఘాటిం చారు. ఈ రోజున మరో మాట కూడా చెబుతున్నామని తెలంగాణలో వంద సీట్లు గెలవడం ద్వారా బీఆర్ఎస్‌ను బొందపెడ తామన్నారు. సోమవారం ఖమ్మంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పొంగులేటి మాట్లాడు తూ.. అధికార బీఆర్ఎస్ ఎన్ని ఆటంకాలు సృష్టించినా అధిగమించి జనగర్జన సభకు భారీగా తరలివచ్చిన అభిమానులకు, కాంగ్రెస్ శ్రేణులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. 2లో..


2లో..

# అక్రమ ఇసుక c/o బంకు రామారావు

రామారావు దర్శకత్వంలో గోదావరి విలవిల

నో బుకింగ్... ఓన్లీ లోడింగ్...

నన్ను ఆపేదెవరు...నాకు చెప్పేదెవరు

నిత్యం వంద లారీల ఇసుకను తరలిస్తున్న వైనం

నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తరలింపు

గోదావరిని గోస పెడుతున్న గొమ్ముూరు రీచ్

జేసీబీతోనే ఇసుక తవ్వకాలు.. డైరెక్టుగా లారీల్లోనే లోడింగ్

అర్ధరాత్రి అయితే చాలు అక్రమ ఇసుక రవాణా

వానాకాలం వస్తున్న తరుణంలో ముందస్తు లోడింగ్‌లు

రెవెన్యూ, మైనింగ్ అధికారుల కనుసన్నల్లోనే అక్రమ ఇసుక దందా

భద్రాద్రి కొత్తగూడెం, ప్రభాతవార్త:

"గిరిజనులకు ఆదెరుగా... వారికి జీవనోపాధిని కల్పించ డంతో పాటు ప్రభుత్వానికి భారీగా ఆదాయాన్ని తెచ్చిపెట్టే ఇసుక రీచ్‌లను ఓ రాబంధువు ఆక్రమించేసుకున్నాడు... గిరిజనులను అడ్డం పెట్టుకొని బినామీ పేరుతో ఇసుక రీచ్‌ను కైవసం చేసుకొని ఎలాంటి బుకింగ్‌లు లేకుండానే ఓన్లీ లోడింగ్‌లు చేస్తూ లక్షల్లో దర్జాగా దండుకుంటున్నాడు... తన వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా అభివృద్ధి చెందడం, మంచిగా లాభాలు కురిపించడంతో సంబంధిత అధికారులకు


2లో..

# బీఆర్ఎస్ ప్రభుత్వం ఏ పార్టీకీ బీ టీంగా ఉండదు

- రాజకీయ పబ్బం గడిపేందుకు బీఆర్ఎస్ పార్టీపై అవాకులు చవాకులు సరికాదు
- బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏ పార్టీకీ బీ టీంగా ఉండదని ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్ అన్నారు. సోమవారం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజకీయ పబ్బం గడుపుకునేందుకు

# ఘనంగా గురుపౌర్ణమి పర్వదిన వేడుకలు

16లో..




# సమస్యల పరిష్కారానికి చర్యలు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్

16లో..





2లో..

# అన్యాయం ఎక్కడుంటే హనుమంతు అక్కడే ఉంటాడు

-ధరణి అక్రమాలపై సహించేది లేదు

-వేల ఎకరాల పేదల భూములు మాయం

ఖమ్మం, ప్రభాతవార్త

అన్యాయం ఎక్కడ జరిగితే హనుమంతరావు అక్కడే ఉంటాడని కాంగ్రెస్ సీనియర్ నాయకులు, రాజ్యసభ మాజీ సభ్యులు వి. హనుమంతరావు అన్నారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయం

# ఆ మాటకు కట్టుబడి ఉన్నాం

(మొదటి పేజీ తరువాయి..)

ఖమ్మంలో బీఆర్ఎస్ ఆవిర్భావ సభకు మించి కాంగ్రెస్ సభ నిర్వహిస్తామని తాము ముందుగానే చెప్పినట్లు జనగర్జన సభను ప్రజలు విజయవంతం చేశారని అన్నారు. సభ నిర్వహణకు ఏర్పాట్లు ప్రారంభించిన నాటి నుండి అధికార పక్షం అడుగడుగునా అడ్డుకున్న వివరాలను మీడియాకు వివరించారు. సభా ప్రాంగణానికి వెళ్లే దారిలో ఎన్ఎస్‌పి కాలువపై గతంలో తాము ప్రయివేట్‌గా ఏర్పాటు చేసుకున్న వంతెనను కూడా తొలగించడానికి నోటీసులు ఇచ్చారని అన్నారు. న్యాయ స్థానాలను ఆశ్రయించడం ద్వారా ఆ వంతెనను కూల్చకుండా అడ్డుకోగలిగామని అన్నారు. వంతెనతో ఆరంభమైన అడ్డంకులు, అరాచకాలు జిల్లా వ్యాప్తంగా పోలీస్ చెక్‌పోస్టులు పెట్టే వరకు వెళ్లాయని ఆరోపించారు. బయట జిల్లాల నుండి రవాణా శాఖ సిబ్బందిని ఇక్కడకు తరలించి మరీ భారీగా వాహనాలను నిలిపేశారని గుర్తు చేశారు. ఎవరెన్ని



అడ్డంకులు సృష్టించినా పోలీసు వలయాలను సైతం దాటుకొని వచ్చి జనగర్జన సభను విజయవంతం చేసిన పార్టీ శ్రేణులకు ఎప్పటికీ కృతజ్ఞతగా ఉంటామన్నారు. ఒక్క ఖమ్మం జిల్లాలోనే కాకుండా ఇటు తెలంగాణలో అటు కేంద్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి నేతలంతా ఒక్కతాటిపై నడిచి లక్ష్యాన్ని ముద్దాడతామని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నేతలు పిడమర్తి రవి, మువ్వా విజయ్‌బాబు, తుళ్లూరి బ్రహ్మయ్య, మద్దినేని బేబీ స్వర్ణకుమారి, కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు, విజయీబాయి, బొర్రా రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక... కేరాఫ్ 'బంకు రామారావు'

(మొదటి పేజీ తరువాయి..)

కూడా ముడుపులు ఇచ్చి తన దారికి అడ్డు పడకుండా చూసుకుంటున్నాడని ప్రజలు ఆరోపిస్తున్నారు..." పవిత్ర గోదావరి నదిలో దొరికే ఇసుకను గిరిజన సొసైటీల ద్వారా విక్రయిస్తూ సొసైటీలకు, ప్రభుత్వానికి ఆదాయం వచ్చేలా చర్యలు తీసుకుంది. ఇదే అదునుగా భావించిన మన బంకు రామారావు ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారు. గోదావరి తల్లిని అరగోస పెడుతున్నారు. పేరుకు మాత్రమే గిరిజన సొసైటీ... అక్కడ జరిగేది మొత్తం దందానే... అసలు సూత్రధారి ఈ బంకు యజమానే... అతనే ఈ చక్రం మొత్తం తిప్పుతున్నాడు... అసలు ఎలాంటి బుకింగ్‌లు లేకుండానే లారీలతో ఇసుక తోలుకుంటున్నారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం నాగినేని ప్రోలు గ్రామానికి కూతవేటు దూరంలో ఉన్న పాత గొమ్మూరు ఇసుకర్యాంపులో ఇసుక కుబేరుడు ఈ నయాదందాకు తెరలేపారు. ఇసుక ర్యాంపులో అక్రమాలకు అడ్డు అదుపు లేకుండా రవాణా చేస్తున్నాడు. ఆ రాముడు ప్రజా శ్రేయస్సు కోసం అరణ్యావాసం వెళ్తే... ఈ రామారావు తన శ్రేయస్సు కోసం ధన సంపాదనే లక్ష్యంగా అక్రమ రవాణాకు తెరలేపుతున్నాడు... సాయంత్రం 6 గంటల నుంచి తెల్లవారు జామున 6 గంటల వరకు సుమారు 12 గంటల సమయంలో రాత్రంతా జీరోదందాకు పాల్పడుతున్నారు. అసలు రాత్రేంటి పగలేంటి మొత్తం జీరో దందానే... ఎలాంటి రిసీప్ట్‌లు లేకుండానే ఇసుక రవాణా జరుగుతున్నా అధికారులు మాత్రం ఏం చేయలేక పోతున్నారు. ఇష్టారాజ్యంగా ఇసుకను తోడుతూ కోట్లు సంపాదిస్తున్నారు. ఇసుక తవ్వకాలను అరికట్టాల్సిన అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు. అడ్డుకోవాల్సిన వారే సహకరిస్తుండటంతో మాఫియా మరింతగా చెలరేగిపోతోంది.

బూర్గంపాడు మండలంలో ఒకరిని చూసి మరొకరు ఇసుక దందాకు పాల్పడుతూనే ఉన్నారు. గోదావరి పరివాహక ప్రాంతంలో దొరికే నాణ్యమైన ఇసుకను ఉభయ జిల్లాలతో పాటు ఇతర జిల్లాలు, రాష్ట్రాలను కూడా దాటవేస్తూ డబ్బులు ఆర్జించుకొని తమ జేబులు నింపుకుంటున్నారు. ఇసుకను ఇష్టానుసారంగా తవ్వడం వల్ల భూగర్భజలాలు అడుగంటుతాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**– రామారావు దర్శకత్వంలో గోదావరి విలవిల**

బూర్గంపాడు మండలంలోని గొమ్మూరు ఇసుక ర్యాంపులో లక్ష క్యూబిక్‌లు గవర్నమెంట్ ప్రతిపాదించిన సొసైటీ తరపున బెడ్‌ను ఒక



ప్రబుద్ధుడైన కాంట్రాక్టర్‌కు అప్పజేప్తే లక్ష్యాన్ని మించి మూడు నాలుగు లక్షల వరకు క్యూబిక్ ఇసుకను తోడేసి అమ్మేస్తూ కోట్లు గడిస్తున్న ప్రబుద్ధుడు బంకు రామారావు దర్శకత్వంలో గోదావరి విలవిలాడుతుందని పలువురు ఆరోపిస్తున్నారు. రద్దీ ప్రాంతంలో సైతం వందల లారీలను ఒక్క డీడీ కూడా లేకుండా ఇష్టానుసారంగా నడుపుతున్న పట్టించుకునే అధికారిగాని ప్రశ్నించే తత్వం లేని అధికారులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో ఉన్నారు. పేరుకు మాత్రమే గిరిజన సొసైటీ ర్యాంపులు కానీ... పెత్తనం మొత్తం అగ్రవర్ణాలదే... అయితే భద్రాచలం పరిసర ప్రాంతాల్లో నిర్వహించే ఇసుక రీచ్‌లను ప్రజా ప్రతినిధుల అండదండలతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా నడిపించుకొని భారీగానే దండుకుంటున్నారు. అయితే ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇసుక ర్యాంపుల్లో సీసీ కెమేరాలు ఉండాలి... అయితే ఇక్కడ మాత్రం సీసీ కెమేరాలు లేవు... వే బ్రిడ్జి అసలే లేదు. రాత్రి పగలు మిషన్లతోనే పనులు. సాయంత్రం ఆరు తరువాత అధిక లోడ్‌లు. ఏ రూల్స్ లేవు. అసలు చెక్‌పోస్టుల కాడ కూడ పట్టించుకోవడం లేదు. ఎవరూ కంట్రోల్ చేయడం లేదు. రక్షక భటులు కూడా చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. రోజుకు వందల బండ్లు పోతున్నాయి. బిల్లులు కాదు జీరోలే పోతున్నాయి. తెల్లవారు జామున జీరోలు పోతున్నాయి. నైట్ బండ్లు ఎల్లిపోవాలి. సిస్టం ఇలానే ఉంది. ఎవరు పట్టించుకోవడం లేదు. ఎవరు అడగటం లేదు. ఒక డీడీ మీదనే మూడు నాలుగు బండ్లు తిరుగుతున్నాయి. కొత్తగూడెం చౌరస్తాలో అన్ని అవే బండ్లు దొరుకుతాయి. అసలు డీడీలు కావు జీరోలే కనిపిస్తున్నాయి.

**– నన్ను ఆపేదెవరు...నాకు చెప్పేదెవరు**

ఆయనో బంక్ యజమాని... అందరికీ ఆయన బంకు రామారావుగా సుపరిచితులు... ఆయన ఇప్పుడు బంక్‌తో పాటు ఇసుక ర్యాంపును కూడా నిర్వహిస్తున్నారు. అయితే తన పరిచయాలు... ఉన్న బ్యాక్‌గ్రౌండ్, అధికారులతో ఉన్న సంబంధాలతో తన వ్యాపారం మూడు పువ్వులు ఆరకాయలుగా కొనసాగుతోంది. నో చెప్పాల్సిన అధికారులు... అసలు ఎలాంటి బుకింగ్‌లు లేకుండా రవాణా చేసే లారీలకు సంబంధిత రెవెన్యూ, పోలీస్ అధికారులు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేస్తున్నారు. ఎవరైనా ప్రశ్నిస్తే " నన్నాపేదెవరు... నాకు చెప్పేదెవరు" అంటూ బెదిరింపులకు కూడా పాల్పడుతున్నాడు. ఎవరైనా ఫోన్ చేసి ఇసుక రీచ్ గురించి, బుకింగ్‌ల విషయాలను అడిగితే మాత్రం వారిని బెదిరింపులకు గురి చేస్తున్నట్లు తెలుస్తోంది. రాత్రి సమయంలో మాత్రం మరీ ఎక్కువగా ఇసుక అక్రమ రవాణా జరుగుతోంది. ఇదంతా అధికారులకు తెలుసు కానీ ఎవరు పట్టించుకోరు. ఎందుకంటే నెలానెలా జీతం డబ్బుల కంటే ఈ లంచాలే వారి జేబుల్లో ఎక్కువ బరువుగా ఉండటంతో వారు కూడఆ నోరు మెదపడం లేదు. ఇదే అలుసుగా భావించిన సదరు బంకు రామారావు ఎవడ్రా నన్నాపేది.. ఇంకా అలాంటి వాడు పుట్టలేదు... నాకు చెప్పేటోడు కూడా ఎవరు లేడంటూ బీరాలు పలుకుతున్నారు.

**– గొమ్మూరు ర్యాంపును గతంలో అడ్డుకున్న గ్రామస్తులు**

బూర్గంపాడు మండలంలోని నాగినేని ప్రోలు, రెడ్డిపాలెం పంచాయతీ పరిధిలోని గొమ్మూరు గోదావరి ఇసుక ర్యాంపును గతంలో గిరిజన సొసైటీలకు విరుద్ధంగా నిర్వహిస్తున్నారంటూ గ్రామస్తులు అడ్డుకున్న సంఘటన కూడా లేకపోలేదు. నాగినేని ప్రోలు, రెడ్డిపాలెం పంచాయతీ పరిధిలోని గొమ్మూరు గోదావరి ఇసుక ర్యాంపులో జేసీబీ సాయంతో తవ్వకాలు ప్రారంభించారని, విషయం తెలుసుకున్న గ్రామస్తులు ఆందోళనకు దిగారు. సొసైటీ పేరుతో మంజూరైన ర్యాంపులో జేసీబీతో ఇసుక తవ్వకాలు ఎలా చేస్తారంటూ గ్రామస్తులు ర్యాంపు వద్ద ఆందోళన చేయగా ర్యాంపులో ఇసుక తవ్వకాలను నిలిపివేశారు. అయితే బూర్గంపాడు తహసీల్దార్ కార్యాలయానికి చేరుకొని గ్రామస్తులు తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. సొసైటీ నిబంధనలకు అనుగుణంగా ట్రాక్టర్లతోనే ఇసుక బయటికి తీసుకొచ్చిన తర్వాతనే లారీల్లో లోడ్ చేయాలి. కానీ సదరుకాంట్రాక్టర్ మాత్రం ఏకంగా జేసీబీని ర్యాంపులోకి దించి లారీల ద్వారా ఇసుకను లోడ్ చేయించుకొని రవాణా చేస్తున్నారు. గిరిజనులతోనే ఇసుక రవాణా చేయించుకోవాల్సి ఉండగా అందుకువిరుద్ధంగా ఇసుక తోడుతున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

**– రాత్రి సమయంలో ఇసుక రవాణా చేయవద్దు : మైనింగ్ ఏడీ**

రాత్రి సమయంలో ఎలాంటి రవాణా చేయవద్దు. ట్రెంచ్ కూడా కొట్టించాం. గొమ్మూరు రిచ్ విషయంపై కోర్టులో కేసు నడుస్తోంది. రాత్రి సమయంలో రవాణా చేస్తున్నారు, మిషన్లను వాడుతున్నారనే విషయంపై గ్రామస్తులు ఇచ్చిన ఫిర్యాదుపై ఐటీడీఏ పీవోకు మేం కౌంటర్ లెటర్‌ను ఇచ్చాం. మైనింగ్ విభాగం తరపున లెటర్‌ను పంపించాము.



# బీఆర్ఎస్ ప్రభుత్వం ఏ పార్టీకీ బీ టీంగా ఉండదు

(మొదటి పేజీ తరువాయి..)

కాంగ్రెస్ పార్టీ సభలో అబద్ధాలు, అవాస్తవాలు మాట్లాడి బిఆర్ఎస్‌పై విమర్శలు చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఏమి చేస్తారో చెప్పకుండా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ముఖ్యమంత్రి కేసీఆర్‌పై వ్యక్తిగత విమర్శలు చేయడానికే సభా జరిపారని తెలిపారు. రాహుల్ గాంధీ రాష్ట్రంపై అవగాహన లేకుండా పర్యటన చేసేందుకు వచ్చారు అనడానికి వారి వ్యాఖ్యలే నిదర్శనం అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో గిరిజన, ఆదివాసీకి చెందిన 4 లక్షల ప్రజలకు పోడు పట్టాలు ఇచ్చారని, ఆమాత్రం కూడా తెలుసుకోకుండా మాట్లాడటం సిగ్గు చేటున్నారు. బిఆర్ఎస్ పార్టీ ఏ పార్టీకి బీ టీమ్‌గా ఉండదని బడుగు బలహీన వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించే ఏ టీమ్‌గా ఉంటుందని తెలిపారు. బీ టీమ్ గా ఉండేది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని స్పష్టం చేశారు. ఈ జిల్లా ప్రజలందరూ కేసీఆర్ వైపే ఉన్నారని, మీ సభకు వచ్చిన జనమే దానికి నిదర్శనం అన్నారు. ఇదే రేవంత్ రెడ్డి స్కాంగ్రెస్ అని పేరు పెట్టింది ఈయన, తెలంగాణ ప్రజల ప్రాణాలు తీసిన బలి దేవత సోనియా అని అన్నది కూడా రేవంత్‌రెడ్డినే అని గుర్తు చేశారు. కోమటిరెడ్డి ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని, కేసీఆర్‌ని అరే అని సంబోధిస్తావా? అని, మేము తలచుకుంటే హైదరాబాద్, నల్గొండ, ఖమ్మంలో తిరగలేవని హెచ్చరించారు. బిఆర్ఎస్‌లోకి వస్తా అని బేరసారాలు చేసింది మీరు కాదా అని ప్రశ్నించారు. తమ్ముడిని గెలిపించడానికి విదేశాలకు వెళ్లి బీజేపీకి ఓటు వేయమని చెప్పినోడివి నువ్వు కాదా అని అన్నారు.

పిసిసి ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కలలు కలలగానే మిగిలిపోతాయని, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఘనవిజయం సాధించి డిసెంబర్‌లో బీఆర్ఎస్ పార్టీ విజయోత్సవం ఇంతకంటే ఘనంగా ఖమ్మంలో జరుపుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు, సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, జిల్లా రైతు సమన్వయ అధ్యక్షులు నల్లమల వెంకటేశ్వర్లు, జిల్లా యువజన అధ్యక్షులు చింత నిప్పు కృష్ణ చైతన్య, కార్పొరేటర్ కమ్మర్తకు మురళి, బంక మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# అన్యాయం ఎక్కడుంటే హనుమంతు అక్కడే ఉంటాడు

(మొదటి పేజీ తరువాయి..)



సంజీవరెడ్డి భవనంలో సోమవారం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ధరణి పేరుతో బీఆర్ఎస్ ప్రభుత్వం వేల ఎకరాల భూములను పెద్దలకు కట్టబెట్టారని ఆరోపించారు. ఆనాడు ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు దున్నే వాడిదే భూమి అని వందల ఎకరాల భూమిని పేదలకు పంచి పెడితే నేడు బీఆర్ఎస్ ఆ భూములు లాక్కుంటుందని అన్నారు. కీసర ఔటర్ రింగ్‌రోడ్డు పరిధిలో పేద రైతులకు జరుగుతున్న అన్యాయంపై పోరాటం చేస్తామని హెచ్చరించారు. కోర్టులో పెండింగ్‌లో ఉన్న భూమలపై పాసు పుస్తకాలు చేసే అధికారం ఎక్కడిది అని అన్నారు. కోర్టులో విచారణ జరుగుతున్న భూములకు పాసు పుస్తకాలు పుట్టించి దొరకలు పంచిపెడుతున్న బీఆర్ఎస్ పతనం అవ్వక తప్పదని ఆయన అన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో వందల ఎకరాల భూముల్లో అక్రమ వెంచర్లకు అనుమతులు ఇస్తూ పేదల పొట్ట కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరాగాంధీ పంచి పెట్టిన భూములను కాపాడాల్సిన బాధ్యత కాంగ్రెస్‌పై ఉందని, ఆ భూములను తిరిగి పెదలకు పంచి పెట్టాలని అన్నారు. లేదంటే కాంగ్రెస్ పోరాటం ఉధృతం చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు హుస్సేన్, జడ్పీటీసీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బిసి ఉద్యోగుల సంఘం కమిటీ ఎన్నిక

*మహబూబాబాద్, జూలై3, ప్రభాతవార్త*




మహబూబాబాద్ బిసి ఉద్యోగుల సంఘం జిల్లా కన్వినర్‌గా దొంతోజు ఓంకార్, కో కన్వినర్‌గా గునిగంటి శ్రీనివాస్‌లు ఎన్నికయ్యారు. ఈ నెల 2వ తేదీన హైద్రాబాద్‌లోని రవీంద్రబారతిలో బిసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు బాలాచారి ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌గౌడ్‌లు ప్రకటించారు. ఈ సందర్భంగా సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ.. గౌడ బిసి ఉద్యోగులు సంఘటితంగా ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. వెంటనే బిసి క్రిమిలేయర్‌ను నిలిపివేయాలని కోరారు. క్రిమిలేయర్ అమలుతో ఉద్యోగులు నష్టపోతున్నారన్నారు. అనంతరం నూతన కన్వీనర్, కో కన్వీనర్‌లు మాట్లాడుతూ.. సంఘం బలోపేతానికి తమవంతు కృషిచేస్తామన్నారు. తమ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

## బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు పాటుపడాలి

*మహబూబాబాద్, జూలై3, ప్రభాతవార్త*




బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరు పాటుపడాలని జిల్లా అదనపు ఎస్పి జోగుల చెన్నయ్య అన్నారు. సోమవారం ఎస్పి శరత్‌చంద్రపవార్ ఆదేశాల మేరకు చైల్డ్‌ప్రోటెక్షన్ డిపార్ట్‌మెంట్, హెల్త్‌డిపార్ట్‌మెంట్ వివిధ శాఖల అధికారులతో, సిబ్బందితో ముస్కాన్ టిమ్-9 పోస్టర్‌లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎఎస్పి మాట్లాడుతూ.. 18సంవత్సరాల లోపు బాల కార్మికులుగా పనిచేస్తున్న పిల్లలు గొర్రెలు, పశువుల కాపరిగా, కిరాణం, మెకానిక్, హోటళ్లలో పనిచేస్తూ, రోడ్లపై బిక్షాటన చేస్తున్న బాలకార్మికులను గుర్తించి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇప్పించి వారికి అప్పగించడం, స్టేట్‌హోంకు పంపించడం జరుగుతుందన్నారు. ఎవరైనా బలవంతంగా పిల్లలతో బిక్షాటన, వెట్టిచాకిరి చేయిస్తే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దుస్తులు పంపిణీ

*సీరోలు, జూలై3, ప్రభాతవార్త*



మండలంలోని కంపెల్లితండా పాఠశాలలో సోమవారం విద్యార్థులకు దుస్తులు, టై, బెల్ట్ ఉచితంగా అందజేసినట్లు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు కె.లక్ష్మినారాయణ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంప్లెక్స్ పరిధిలోని వివిధ పాఠశాలలను సందర్శించి రిజిస్టర్లు, రికార్డ్స్, తనిఖీ చేసి తెలుగు, ఆంగ్లంలో విద్యార్థుల పట్టణ సామర్థ్యాన్ని పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సిఆర్పి నవీన్‌కుమార్, కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలల ఉపాధ్యాయులు శ్రీనివాస్, వెంకన్న, భవాని, పద్మజ, ఉషారాణి, హారిక, కల్పన, రమ్య, సుభాషిణి, షాహిన్, ఆశ్విని తదితరులు పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ స్కూల్లో అడ్మిషన్‌ల ఎంపిక

*మరిపెడ, జూలై3, ప్రభాతవార్త*

ఈ నెల 5వ తేదీన మరిపెడ మండలస్థాయి స్పోర్ట్స్ స్కూల్ అడ్మిషన్ ఎంపిక జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో జరుగుతుందని మండల ఇంచార్జి విద్యాశాఖ అధికారి భూక్య పూల్‌సింగ్ సోమవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. నాల్గవ తరగతి విద్యార్థులు 1.09.2013 నుండి 31.08.2014 మధ్య జన్మించి మూడవ తరగతి ఉత్తీర్ణులైన వారు మాత్రమే, ఐదవ తరగతిలో 1.09.2012నుండి 31.08.2013 మధ్య జన్మించి నాల్గవ తరగతి అర్హత సాదించినవారు మాత్రమే అర్హులన్నారు. ఆసక్తిగల క్రీడాకారులు స్టడి, పుట్టినరోజు ధృవీకరణ పత్రంతో ఫిజికల్ టెస్‌టన ప్రావీణ్యం ఆధారంగా జిల్లాస్థాయికి పంపించడం జరుగుతుందన్నారు. పూర్తి వివరాలకు స్థానిక ప్రధానోపాధ్యాయుడు ఈ.అనంతరావు, డిఎస్ శంకర్‌నాయక్‌లను సంప్రదించాలన్నారు.

## సికిల్ సెల్ ఎనిమియా పరీక్షలను పర్యవేక్షించిన జిల్లా లెప్రసీ అధికారి



*కామేపల్లి, జూలై 3 ప్రభాతవార్త:*

కామేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహిస్తున్న సికిల్ సెల్ ఎనిమియా పరీక్షలను జిల్లా లెప్రసీ అధికారి డాక్టర్ ప్రవీణ సోమవారం పర్యవేక్షించారు. వైద్య సిబ్బంది, విద్యార్థులకు పలు సలహాలు, సూచనలు చేశారు. 5నుండ 15ఏళ్లలోపు విద్యార్థులు విధిగా సికిల్ సెల్ ఎనిమియా పరీక్షలను చేయించుకోవాలని ఈ సందర్భంగా కోరారు. రుగ్మతలను గుర్తించి నివారించుటకు ఈ పరీక్షలుఎంతగానో దోహదపడుతాయన్నారు. జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న కార్యక్రమం దృష్ట్యా ప్రాధాన్యతను ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జి. శిరీష, హెచ్ఇవో బి. దూప్‌సింగ్, హెచ్‌ఎం ఎం. ఉమాశంకర్, ఆర్‌బిఎస్‌కె డాక్టర్ మాధవి, ఎఎన్ఎం ఉష, హెల్త్ అసిస్టెంట్ గోవిందా తిరుమలయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగంలో రాణించి ముందుకు సాగాలి

*కామేపల్లి, జూలై 3 ప్రభాతవార్త:*

విద్యార్థులు విద్యారంగంలో రాణించి ముందుకు సాగాలని కామేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం ఎం.

ఉమాశంకర్ పిలుపు నిచ్చారు. పాఠశాలకు చెందిన విద్యార్థి తరుణ్ ఎన్ఐటిలో జలంధర్ (పంజాబ్)లో సిఎస్ఇ సీట్లు సాధించడంతో సోమవారం తరుణ్‌ను అభినందించి ప్రతిభను కొనియాడారు. జాతీయ స్థాయిలో ప్రతిభ కనపర్చడం గర్వకారణం అన్నారు. రానున్న రోజుల్లో అంతర్జాతీయ స్థాయిలో కూడా విద్యార్థులు రాణించి భావి జీవితాన్ని బంగారుమయం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బాలికలకు అండగా ఏఐడి



*కామేపల్లి, జూలై 3 ప్రభాతవార్త:*

బాలికలకు అండగా ఏఐడి అండగా ఉంటుందని కమ్యూనిటీ సోషల్ మోబలైజర్ జర్పల రవీందర్ అన్నారు. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన, పిల్లల అక్రమ రవాణా, బాలికల పట్ల లైంగిక వేధింపులు, బాల్య వివాహాల నియంత్రణ కోసం ఏఐడి సంస్థ పనిచేస్తుందన్నారు. సోమవారం కామేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రచారం నిర్వహించి బాలికలను చైతన్య పరిచారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం ఎం. ఉమాశంకర్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

### 5న కామేపల్లిలో ఇజిఎస్ సామాజిక తనిఖీ ప్రజా వేదిక

*కామేపల్లి, జూలై 3 ప్రభాతవార్త:*

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం మండల 14వ, సామాజిక తనిఖీ ప్రజా వేదికను ఈనెల 5న కామేపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఎంపిడివో కుడుముల విజయభాస్కర్‌రెడ్డి, ఏపివో అద్దంకి శ్రీరాణి సోమవారం తెలిపారు. 1 డిసెంబర్ 2019 నుండి 31 మార్చి 2023 వరకు జరిగిన పనులపై సామాజిక తనిఖీ బృందం జూన్ 19 నుండి జూలై 4 వరకునిర్వహించిన తనిఖీ నివేదికను ప్రజా వేదికలో సమర్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు, ఉపాధి హామీ కూలీలు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

# నేరాలు-దారుణాలు

## వైరా బస్టాండ్‌లో 12 కేజీల గంజాయి పట్టివేత



*వైరా, జులై03, ప్రభాతవార్త:*

వైరా బస్టాండ్ నందు ఆర్‌టిసి బస్సులో తరలిస్తున్న గంజాయిని ఎక్సైజ్ స్పెషల్ స్క్వాడ్ సిబ్బందితో కలిసి పట్టుకున్నారు. ఒడిస్సా రాష్ట్రంలో మల్కన్‌గిరి నుండి ఒక వ్యక్తిని, ఒక యువతి బ్యాగుల్లో హైదరాబాద్‌కు తరలించేందుకు భద్రాచలం బస్టాండ్ వద్దకు వచ్చి భద్రాచలం నుండి హైదరాబాద్ వెళ్లే ఆర్‌టిసి బస్సుల్లో బ్యాగుల్లో సుమారు 12 కేజీల గంజాయి సుమారు రూ.2లక్షలు విలువ చేసే గంజాయిని తీసుకెళుతుండగా ఎక్సైజ్ స్పెషల్ స్క్వాడ్ పోలీసులు నిఘా వేసి వైరా బస్టాండ్‌లోకి వచ్చిన ఆర్‌టిసి బస్సును చాకచక్యంగా ఆపి రెండు బ్యాగులను అదుపులోకి తీసుకున్నారు. ఈ గంజాయి తరలింపుపై ఎక్సైజ్ పోలీసులు స్టేషన్‌కి తరలించి పూర్తిస్థాయిలో విచారణ చేపట్టారు.

## ఎంపీవోకు సమ్మె నోటీస్ అందించిన జేఏసీ



*ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :*

గ్రామ పంచాయతీ కార్మికుల వేతనాలు పెంచాలని, పర్మినెంట్ చేయాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని తదితర డిమాండ్ల పరిష్కారంకై ఈనెల 6 నుంచి రాష్ట్ర జేఏసీ జరప తలపెట్టిన నిరవదిక సమ్మె నోటీసును సోమవారం ఇల్లెందు ఎంపీవో చిరంజీవికి అందజేశారు. కార్యక్రమంలో జిల్లా జేఏసీ కో కన్వీనర్ జటంగి వెంకన్న, మండల జేఏసీ చైర్మన్ తొగర సామేల్, నాయకులు కొక్కు సారంగపాణి, ఎస్‌కె యాకూబ్ షావలి, దనసరి వంశీ, కుంజ శ్రీను, ఆంగోతు శ్రీను, ఎగ్గి విజయ్, కారంగుల కిరణ్, దైద రాధాకృష్ణ పాల్గొన్నారు.

## నేడు ఇల్లెందు గ్రామీణంలో పోడు పట్టాల పంపిణీ

*ఇల్లెందు, ప్రభాతవార్త :*

ఇల్లెందు మండలంలోని పలు మారుమూల గ్రామాల్లో మంగళవారం పోడు భూముల సంబరాలు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ తెలిపారు. మండల పరిధిలోని మర్రిగూడెం, పోలారం, కొమరారం, పోచారం, బోయితండా, మాణిక్యారం, ముత్తారపుకట్ట, మసివాగు, కొమ్ముగూడెం, మామిడిగూడెం, రొంపేడు, మిట్టపల్లి పంచాయతీల్లో పోడు సంబరాలు చేస్తూ రైతులకు పట్టాలు అందిచనున్నట్లు వెల్లడించారు.

## సమ్మె నోటిస్ అందజేసిన కార్మిక జేఏసీ

*టేకులపల్లి, ప్రభాతవార్త:*



మండలంలో 36 గ్రామపంచాయతీ కార్మికులు ఈనెల ఆరో తారీఖు జరగబోయే సమ్మెలో భాగంగా టేకులపల్లి ఎంపీడీవో వీరబాబు, ఎంపీవో గణేష్ గాంధీలకు సమ్మె నోటిస్‌ను సోమవారం అందజేసినట్లు సీఐటియు జిల్లా అద్యక్షులు జేఏసీ కన్వీనర్ మాలోత్ సతీష్ తెలిపారు. గ్రామపంచాయతీ కార్మికులకు నేటి వరకు కనీస వేతనాలు అమలు కావడం లేదని, జీవో నెంబర్ 51 రద్దు చేసి క్యాటగిరి వారీగా వేతనాలు పెంచాలని, కారోబార్లకు బిల్ కలెక్టర్‌లకు ప్రత్యేక హోదా కల్పించాలని డిమాండ్ చేశారు. 6వ తారీఖున జరగబోయే సమ్మెకు గ్రామపంచాయతీ కారినమకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్మిక శక్తిని ఈ సమ్మె ద్వారా చూపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు ప్రసాద్, సీఐటియు మండల నాయకులు బిచ్చు, వీరన్న, నాగేశ్వరావు, వెంకటాచారి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.




## డిగ్రీ అడ్మీషన్‌లు ప్రారంభం

**-ప్రిన్సిపల్ డీ.భద్రయ్య**

*భద్రాచలం, ప్రభాతవార్త :*
డా.బీ.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో 2023 -2024 విద్యా సంవత్సరానికి డిగ్రీ అడ్మీషన్‌లు ప్రారంభమైనవని, భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డీ.భద్రయ్య, కో.ఆర్డినేటర్ వి.కామేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్, ఓపెన్ ఇందర్, ఐటీఐ, డిప్లామా, తత్సమాన విద్యార్హత కలిగి డిగ్రీ చదవాలని, ఆసక్తి గల అభ్యర్థులు, డా.బీఆర్‌ఏవోయూ ఆన్‌లైన్ ద్వారా అప్లై చేసుకోవాలని తెలియజేశారు. పూర్తి వివరాలకు భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్టడీ సెంటర్‌ను సంప్రదించాలని తెలియజేశారు. చివరి తేదీ జూలై 31వ తారీఖు వరకు ఉందని, వివరాలకు 7382929639, 6301775925, 9441317476 నెంబర్‌లను సంప్రదించాలని సూచించారు.

## విద్యార్థులకు సికిల్‌సెల్ అనీమియా స్క్రీనింగ్ పరీక్షలు

*చర్ల, ప్రభాతవార్త :*




చర్ల మండలంలోని సత్యనారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న పెద్ద మిడిసిలేరు గిరిజన సంక్షేమ ఆశ్రమ (బాలికలు) ఉన్నత పాఠశాలలో 90 మంది విద్యార్థినిలకు డా.దివ్యనయన ఆధ్వర్యంలో సికిల్ సెల్ అనీమియా నిర్ధారణ రక్త పరీక్షలు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ బెండబోయిన రాదర లక్ష్మీ ప్రారంభించారు. ఎచ్.ఎం చంద్రకళ, హస్టల్ వార్డెన్ రాధల సమక్షంలో ఈ పరీక్షలు జరగగా డీపీఎంవో సత్యనారాయణ, హెచ్ఈవో బాబురావు, ఎంఎల్‌హెచ్‌పీ దీప్తి, హెల్త్ అసిస్టెంట్ సుబ్బారావు, వరప్రసాద్, కృష్ణవేణి, సమ్మక్క, ఆశాకార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీదత్తశేషసాయిబాబా మందిరంలో గురుపౌర్ణమి పూజలు

**-భారీగా తరలి వచ్చిన భక్తజనం**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ము గూడెం గ్రామంలో వెలసి ఉన్న శ్రీదత్తశేషసాయిబాబా మందిరంలో గురు పౌర్ణమి సందర్భంగా బాబా వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. 13వ గురుపౌర్ణమి మహోత్సవాలను ఆలయ అధ్యక్షుడు వీటీవీ రమణారావు ఆధ్వర్యంలో బాబా వారి మందిరంలో నిర్వహించారు. ఉదయం 5.30 నిమిషాలకు సాయిబాబా వారికి మేలుకొలుపు, కాగడ హారతి, 7 గంటలకు 108 కలశాలతో పంచామృత సుగంధ ద్రవ్యాలతో పండ్ల రసాలతో అభిషేకాలు నిర్వహించారు. నూతన పట్టు వస్త్రాలతో బాబా వారిని అలంకరించి అష్టోత్తర పూజా కార్యక్రమాలను శాస్త్రయుక్తంగా నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గురుపౌర్ణమి సందర్భంగా చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో బాబా వారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. సాయంత్రం బాబా వారికి సంధ్యాహారతి, స్టేజీ హారతి తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు బైరెడ్డి సీతారామారావు, కెల్లా శేఖర్, బైరెడ్డి జయవెంకటరమణ, కెల్లా ప్రకాష్, కెల్లా వేణుగోపాల్, కర్రి రవీంద్రకుమార్, పలువురు గ్రామపెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

# సేవా రత్న అవార్డు అందుకున్న గోనెల నాని

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*
బూర్గంపహాడ్ మండల కేంద్రానికి చెందిన గోనెల నాని నిత్యం ప్రజల్లో మమేకమవుతూ నియోజకవర్గ స్థాయిలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న మండల యువజన అధ్యక్షుడు, బీఆర్ఎస్ నాయకుడు గోనెల నాని సేవా రత్న అవార్డు అందుకున్నారు. బూర్గంపహాడ్ మండల కేంద్రంలో ఉంటున్న యువజన నాయకుడు గోనెల నాని తన సేవా కార్యక్రమాలు గుర్తించిన రాష్ట్ర ముదిరాజ్ సంఘం, ముదిరాజ్ చైతన్య వేదిక అధ్యక్షులు శివ ముదిరాజ్ రమేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పండుగ సాయన్న సేవా రత్న అవార్డు ఇచ్చి సత్కరించడం జరిగింది. గోదావరి వరదల సమయంలో నాని చేసిన సేవలకు దేశవ్యాప్తంగా



మన్ననలు వచ్చిన విషయం తెలుసుకున్న ముదిరాజ్ సంఘం వారు హైద్రాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గోనెల నానికి సేవా రత్న అవార్డు ఇచ్చి సత్కరించారు. నాని ఎందరో వ్యక్తులకు తాను స్వయంగా రక్తదానం చేయడమే కాకుండా తన మిత్ర బృందంతో కూడా వందల మందికి రక్తదానం చేపించి మానవత్వాన్ని చాటుకున్నారు. కరోనా కష్టకాలంలో ఎందరో అభాగ్యులు నిరాశ్రయులకు అన్నదానం చేయడమే కాకుండా మండలంలో చాలా కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన సమాజ సేవకుడు, తాను నియోజకవర్గంలో చేసిన విశేష సేవలను గుర్తించి సేవా రత్న అవార్డు అందజేయడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. గోనెల నానికు పలువురు అభినందనలు తెలిపారు.

## స్కూల్ విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగ్ రహిత దినోత్సవం సందర్భంగా దుమ్ముగూడెం మండలంలోని లక్ష్మీనగరం గ్రామంలో ఉన్న సీఎస్ఐ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన ఇరిగేషన్ ఉద్యోగో ఎం.డీ.మస్తాన్‌వలీ, విద్యార్థులకు బ్యాగ్‌లను, బిస్కెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మస్తాన్ వలీ మాట్లాడుతూ .. రేపటి తరాల భవిష్యత్తుకు ఒక అడుగు ముందుకు వేసి ప్లాస్టిక్ నిషేధానికి కృషి చేస్తామని, పిల్లలకు చిన్ననాటి నుండే ప్లాస్టిక్ బ్యాగుల వల్ల కలిగే నష్టంపై అవగాహన కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యేచే పోడు పట్టాలు పంపిణీ

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*
దుమ్ముగూడెం మండలంలోని అర్హులైన గిరిజన రైతులకు పోడు పట్టాల పంపిణీ కార్యక్రమం మంగళవారం స్థానిక ఎమ్మెల్యే పొదెం వీరయ్య చేతులమీదుగా నిర్వహిస్తున్నట్లు దుమ్ముగూడెం ఎంపీడీవో జీ.ముత్యాలరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని నర్సాపురం నడికుడి, ఆర్లగూడెం, పెద్దకమలాపురం, కొత్తూరు, దబ్బనూతుల, అంజిపాక, చిన్ననల్లబెల్లి, చింతగుప్ప, పైడిగూడెం, గౌరవరం పర్ణశాల తదితర గ్రామపంచాయతీలలో పోడు భూముల పట్టాల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు, ప్రజలు పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఆశ్రమ పాఠశాల విద్యార్థినిలకు సికిల్‌సిల్ వైద్యపరీక్షలు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*
మండల పరిధిలోని గౌరవరం ఆశ్రమ గిరిజన బాలికల పాఠశాలలో చదువుతున్న విద్యార్థినిలకు పర్ణశాల పీహెచ్‌సీ వైద్యాధికారి డా.రేణుకారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం సికిల్‌సిల్ వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలతో డా.రేణుకారెడ్డి మాట్లాడుతూ .. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలని వివరించారు. పాఠశాల హెచ్‌ఎం సుజాత, పర్ణశాల పీహెచ్‌సీ హెల్త్ సూపర్‌వైజర్ అనసూర్య, హెల్త్ అసిస్టెంట్ నాగేశ్వరరావు, పలువురు ఏఎన్ఎంలు, ఆశావర్కర్‌లు పాల్గొన్నారు.



## కేంద్ర ప్రభుత్వ పథకాలపై ఇంటింటికి ప్రచారం

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



కేంద్రంలోని బిజేపీ ప్రభుత్వం పేద ప్రజల కోసం ప్రవేశపెట్టిన పలు పథకాలపై దుమ్ముగూడెం మండల బీజేపీ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. మండల పరిధిలోని మహదేవపురం, అంజుపాక, గౌరవరం, బూత్ నెంబర్‌లు 110,111,102 పోలింగ్ బూత్‌లలో కేంద్రంలో ఉన్న బిజేపీ ప్రభుత్వం చేపట్టిన పథకాలపై కరపత్రాలు ద్వారా ప్రచారం నిర్వహించారు. బిజేపీ రాష్ట్ర కమిటీ ఆదేశాలతో దుమ్ముగూడెం మండలానికి వచ్చిన విస్తారక్ అవికాష్‌కాంత్, గిరిజన మోర్చా ఉపాధ్యక్షుడు చెరుకూరి సతీష్‌కుమార్, ముఖ్యఅతిథులుగా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రజలకు కేంద్ర ప్రభుత్వ పథకాలపై వారు వివరించారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం మండల బీజేపీ అధ్యక్షుడు తెల్లం శేఖర్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు తెల్లం చలపతి, బూత్ అధ్యక్షుడు, శ్రీను, సారయ్య, లక్ష్మణ్‌రావు, బిజేపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రామయ్యకు రూ.50వేల విలువైన సిమెంట్‌ను అందజేసిన నాగార్జున సిమెంట్స్

*భద్రాచలం, ప్రభాతవార్త :*



భద్రాచలంలోని శ్రీసీతారామ చంద్రస్వామి దేవస్థానంకు నాగార్జున సిమెంట్స్ లిమిటెడ్ యాజమాన్యం రూ.50వేల విలువైన సిమెంట్ బస్తాలను విరాళంగా అందజేసింది. నాగార్జున సిమెంట్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో విశిష్ట సిమెంట్స్ వస్తున్న నేపథ్యంలో రామయ్యకు 151 బస్తాల సిమెంట్‌ను సోమవారం దేవస్థాణం ఇంజనీరింగ్ విభాగంగా ఈ ఈ వీ.రవీంద్రనాథ్‌కు లాంఛనంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో నాగార్జున సిమెంట్స్ యాజమాన్యం, వారి సిబ్బంది పాల్గొన్నారు.

## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

*భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :*
భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలోనే రైతు సంక్షేమానికి పెద్దపీట

## -మడుపల్లిలో అభివృద్దిపనులకు భూమిపూజ-మధిర ఏఎంసి నూతనకమిటి ప్రమాణస్వీకారం

### పాల్గొన్న తాతామధు, లింగాల, కొండబాల, నల్లమల

*మధిర,జూలై3(ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలో రైతుసంక్షేమానికి ప్రధమప్రాధాన్యతనిచ్చిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిది, సిఎం కెసిఆర్‌దేనని బిఆర్ఎస్ జిల్లాఅధ్యక్షుడు ఎమ్మెల్సీ తాతామధు,జడ్పీఛైర్మన్





లింగాలకమల్‌రాజ్, నీడ్స్‌కా. ఛైర్మన్ కొండబాలకోటేశ్వరరావు,డిసిసిబి ఛైర్మన్ కూరాకులనాగభూషణం,రైతుబంధుకన్వీనర్ నల్లమలవెంకటేశ్వరరావులు పేర్కొన్నారు. సోమవారం మధిర వ్యవసాయమార్కెట్‌కమిటి ప్రమాణస్వీకార కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఛైర్మన్‌గా బోనకల్‌మండలంకు చెందిన బంధశ్రీనివాసరావు,వైస్‌ఛైర్మన్‌గా మధిర మండలానికి చెందిన కటికలసత్యనారాయణరెడ్డి లతో పాటు కమిటి సభ్యులతో ప్రత్యేక కార్యదర్శి సత్యనారాయణ ప్రమాణం చేయించారు. అనంతరం జరిగి కార్యక్రమంలో తొలుత ఇటీవలి మృతిచెందిన ఉద్యమగాయకుడు సాయిచంద్ కు నివాళులర్పించారు. తాతామధు మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడిన తరువాత కెసిఆర్ నేతృతంలోని ప్రభుత్వం రైతులపక్షపాతి అనేక పథకాలను చేపట్టిందన్నారు. ప్రత్యేకించి వ్యవసాయమార్కెట్ కమిటీలను బలోపేతం చేయడం ద్వారా రైతులు పండించిన పంటను గిట్టుబాటుధరకు కల్లాల్లోనే కొనుగోలు చేస్తున్నామన్నారు. ఎఎంసిలలో రిజర్వేషన్లను అమలుచేయడం ద్వారా పాలకవర్గాల బాద్యతలను అన్నిసామాజిక వర్గాలకు అందేలా చేసామన్నారు.రాష్ట్రంలో అందుబాటులో ఉన్న ప్రతి నీటివనరును సద్వినియోగం చేసుకునే దిశగా ప్రాజెక్టుల రూపకల్పన, చెరువుల ఆధునీకరణ,లిఫ్ట్‌లు, చెక్‌డ్యాంల నిర్మాణాలతో అటు భూగర్భజలాలను పెంచి తాగు,సాగునీటి అవసరాలను తీర్చడం ద్వారా రాష్ట్ర సస్యశ్యామలంగామరి పంటల సాగుతో దేశంలో అగ్రబాగాన నిలిచిందన్నారు.

**మడుపల్లిలో అభివృద్ధి పనులకు భూమిపూజ :**

మున్సిపాలిటీ పరిధిలోని మడుపల్లి గ్రామంలో రూ.93లక్షల అంచనాతో నూతనంగా నిర్మాణం చేపట్టనున్న సిసిరోడ్‌పనులకు ప్రజాప్రతినిధులు భూమిపూజ చేసారు. ఈక్రమంలోనే బస్తీదవాఖానాను ప్రారంభించారు. మధిర నియోజకవర్గ కేంద్రంలో,మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధికి కోట్లాది రూపాయలను వెచ్చించడం జరుగుతున్నదన్నారు. సిఎం ప్రత్యేక అభివృద్ధి నిధుల ద్వారా రూ.30కోట్లతో అనేక అభివృద్ధిపనులకు శ్రీకారం చుట్టడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఈకార్యక్రమాల్లో మున్సిపాలిటీ ఛైర్‌పర్సన్ మొండితోకలత జయాకర్, వైస్‌ఛైర్‌పర్సన్ శీలంవిద్యాలత వెంకటరెడ్డి, డిఎంహెచ్‌వో డా.మాలతి, వైధ్యాధికారులు డా.వెంకటేష్ కౌన్సిలర్‌లు మేడికొండ కళ్యాణికిరణ్, తొగరువరలక్ష్మి ఓంకార్‌లతో పాటు సీనియర్ నాయకుడు బొమ్మెరరామ్మూర్తి పలువురు నాయకులు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# బాబా ఆలయంలో లింగాల కమల్‌రాజు పూజలు

*బోనకల్ ప్రభాతవార్త:*

బోనకల్ మండల కేంద్రంలో గల సాయిబాబా గుడిలో గురు పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలలో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజ్ పాల్గొని స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ముందుగా సాయిబాబా దర్శనం చేసుకున్న లింగాల కమల్‌రాజ్ మాట్లాడుతూ.. బోనకల్ మండల కేంద్రంలో సాయిబాబా మందిర కమిటీ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం గురు పౌర్ణమి రోజున ఎంతో భక్తిశ్రద్ధలతో



మందిరం ఆవరనలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం సంతోషకరమైన విషయమని, ఈ కార్యక్రమానికి భక్తులు వేల సంఖ్యలో హాజరై బాబాకు పూజలు నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ



మండల అధ్యక్షుడు మల్లికార్జునరావు, మాజీ జెడ్పిటిసి బానోతు కొండ, సహకార సంఘం అధ్యక్షులు, పార్టీ నాయకులు గుండపనేని సుధాకర్‌రావు, పోటు వెంకటేశ్వర్లు, మోర్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సీతారామచంద్రస్వామి అలయంలో మండలాభిషేకం



*హాలియా, ప్రభాతవార్త. జూలై 3:*

హాలియా మున్సిపాలిటీ ఇబ్రహీంపేట గ్రామంలోని శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంలో సోమవారం మండలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా అలయంలో ఉదయం విశ్వక్షేణ అరాధన, పుణ్యావాహచనం, కంకణధారణ, మూలమంత్ర హోమం, నవకళాశాభిషేకం తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు యడవల్లి నరేందర్‌రెడ్డి, కౌన్సిలర్ అనుపమరెడ్డి, పీఏసీఎస్ కొత్తపల్లి డైరెక్టర్ నల్లబోతు వెంకటయ్యయాదవ్, విశ్రాంత పీఈవో కీసరి యుగంధర్‌రెడ్డి, కీసరి రాంరెడ్డి, సాయికుమార్, పేరూరి గోవింద్, నల్లబోతు కొండలు, నరేష్, ప్రధాన అర్చకులు గోవర్ధన రాఘవాచార్యులు, యాజ్ఞాచార్యులు, శ్రీరామచార్యులు, విజయ్‌కుమార్, అచార్య శ్రీనాథ్ పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సమస్యలను వెంటనే పరిష్కరించాలిః పీఅర్‌టీయు



*హాలియా, ప్రభాతవార్త. జూలై 3:*

ఉపాధ్యాఉల సమస్యలను వెంటనే పరిష్కరించాలని పీఅర్‌టీయు రాష్ట్ర అసొసియేషన్ అధ్యక్షులు కొల్లు శ్రీనివాస్‌రెడ్డి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గుండా కృష్ణమూర్తిలు డిమాండ్ చేశారు. సోమవారం హాలియాలోని జెడ్‌పీహెచ్‌ఎస్ పాఠశాలలో 2023-24 సంవత్సరానికి పీఅర్‌టీయు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ నూతన పీఅర్‌సీ కమిటీ వెంటనే చేయాలని, సత్వరమే బదిలీలు, ప్రమోషన్లు జరపాలని, పెండింగ్ బిల్లులు క్లీయర్ చేయాలన్నారు. అదే విధంగా సీపీఎస్ రద్దు చేసి ఎంతో కాలంగా ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కోరారు. మండల అధ్యక్షులు గుర్రం రవి, ప్రధాన కార్యదర్శి మంచికంటి మధు అధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా బాధ్యులు చిలకరాజు శ్రీనివాస్, పాంపాటి అరవింద్‌కుమార్, సైదులురావుగౌతమ్, సోమగాని శ్రీనివాస్, మాజీ మండల అధ్యక్షులు నెమలి వెంకట్‌రెడ్డి, చంద్రుడునాయక్, అహ్మేద్, ఉపాధ్యాయులు చంద్రయ్య, భాస్కర్, ఫీరోజ్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.




# ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

## -పదివేల మందికి అన్నదానం



*మధిర,జూలై 3 ప్రభాతవార్త*

గురుపౌర్ణమి సందర్భంగా మధిరపట్టణంలోని సాయిబాబా మందిరంలో సోమవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాబాకు ప్రత్యేకపూజా కార్యక్రమాలు చేపట్టారు. వేకువజాము నుండే భక్తులు తండోపతండాలుగా ఆలయానికి వచ్చి పూజలను చేశారు. ఆలయ నిర్మాణ దాత దివంగత పబ్బతి సుబ్బారావు కుటుంబం ఆధ్వర్యంలో పసురగ్రూప్ అధినేత పబ్బతిరవికుమార్‌చే ప్రతీఏటా నిర్వహించే ఈకార్యక్రమంలో భాగంగా ప్రత్యేకంగా సుమారు 10వేల మందికి అన్నదానం చేసారు. ఆలయ కమిటి ఆద్వర్యంలో భక్తులకు అసౌకర్యాలు కలుగకుండా చర్యలు చేపట్టారు. జిలుగుమాడులోని శ్రీషిర్డీ సాయిబాబా మందిరంలో గురుపౌర్ణమి వేడుకలను నిర్వహించారు.

# సాయిమందిరంలో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

*హాలియా, ప్రభాతవార్త. జూలై 3:*



హాలియాలోని షిరిడీ సాయిమందిరంలో సోమవారం గురుపౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురుపౌర్ణమి వేడుకలకు భక్తులు భారీగా తరలిరాగా ఉదయం కాగడ హారతి అనంతరం 108 కలశాలకు పూజారులచే గణపతి, నవగ్రహ్ పూజ నిర్వహించి అనంతరం స్వామివారికి 108 కలశాలతో వచ్చిన భక్తులు అభిషేకాలు నిర్వహించారు. మధ్యాహ్నం మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం పురవీధుల్లో స్వామివారి శోభయాత్ర శోభాయానంగా భారీ కోలాటాల నడుమ అటపాటలతో నిర్వహించారు. శోభయాత్రలో పాల్గొన్న మహిళలకు డ్రా తీసి 21 మందికి పాలక మండలి చీరలు పంపిణీ చేశారు. అంతకు ముందు దేవాలయంలో దాతల పేర్లతో వారి సేవా తత్పరతను కొనియాడి వారిని సన్మానించారు. కార్యక్రమంలో ధర్మకర్త మిట్టపల్లి సుబ్బారావు, అలయ అధ్యక్షులు తేలపోలు శేఖర్, కార్యదర్శి సక్రునాయక్, కోశాధికారి శివకుమార్, మున్సిపాల్ ఛైర్‌పర్సన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య, ఎడమ కాల్వ మాజీ ఛైర్మన్ మలిగిరెడ్డి లింగారెడ్డి, జిల్లా మిల్లర్స్ అధ్యక్షులు చిట్టిపోలు యాదగిరి, మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి, రామాలయం ఛైర్మన్ మేడేపల్లి మోహన్‌రావు, మిట్టపల్లి వాసులు, వీరమళ్ల కృష్ణయ్య, అంజనేయులు, వెంపటి శ్రీనివాస్, పాంపాటి శ్రీను, కుక్కడపు రమేష్, వీరమళ్ల శ్రీను, ఊరే వేణు, లోకనాథం, చిట్టిపోలు వెంకటేశ్వర్లు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.




# పేద ప్రజల సమస్యల పరిష్కారానికై శ్రమిస్తాం : ఎమ్మెల్యే

<u>పాల్వంచ, జూలై 3 - ప్రభాతవార్త:</u>

పేద ప్రజల సమస్యల పరిష్కారానికై నిత్యం శ్రమిస్తానని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. పాల్వంచ పట్టణ పరిధిలోని వికలాంగులకాలనీలో సెప్టెంబర్ 2021 సంవత్సరంలో వచ్చిన వరదల్లో శనగరవి కుమార్తె అంజలి కొట్టుకుపోయి మరణించింది. ప్రభుత్వం ద్వారా ఆ కుటుంబానికి వనమా రూ.4 లక్షల చెక్కును అందజేశారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే తన ధ్యేయం అని అన్నారు. వనమా రాఘవేందర్‌రావు, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, తహసీల్దార్ రంగా ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, మహిపతి రామలింగం, ఎస్‌వీఆర్‌కే ఆచార్యులు,



బండి చిన్న వెంకటేశ్వర్లు, సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్‌లు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య మహిళ మహాసభ ఆధ్వర్యంలో పూజలు

<u>పాల్వంచ, జూలై 3 - ప్రభాతవార్త:</u>



ఆర్యవైశ్య మహిళ మహాసభ ఆధ్వర్యంలో బొల్లోరుగూడెంలోని లలిత కామేశ్వరి ఆలయంలో ఉన్న వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారికి పాల్వంచలో మొట్టమొదటి సారిగా మహిళలందరూ కలిసి ఆషాడమాసం సందర్భంగా వాసవీమాత అమ్మవారికి ఒడిబియనయం నింపే కార్యక్రమం చేశారు. ఈ వడిబొయ్యం నింపే కార్యక్రమం చేసి అమ్మవారికి కుంకుమ పూజలు కూడా జరిపించి తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పెండ్యాల రోజాలక్ష్మీ, చలువాది రాజ్యలక్ష్మీ, జూలూరి మణి, కల్పన, దీప్తి కొప్పరపు సౌజన్య, హిమశ్రీ, చిల్లంచర్ల అనిత తదితరులు పాల్గొన్నారు.

## గురుపౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు

<u>పాల్వంచ, జూలై 3 - ప్రభాతవార్త:</u>



గురుపౌర్ణమి సందర్భంగా పాత పాల్వంచ షిరిడీ సాయిబాబా దేవాలయంలో ఘనంగా పూజలు జరిగాయి. ఈ పూజల్లో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని ఆలయ పూజారి పురాణం సుమన్‌కుమార్ శర్మ ఆధ్వర్యంలో జరిగిన 11 రకాల అభిషేకాలు, పంచామృతాభిషేకం, అర్చనలు, ప్రత్యేక అలంకరణ, ప్రత్యేక హారతి పూజా కార్యక్రమాల్లో పాల్గొని పూజలు చేశారు. అనంతరం వెయ్యి మందికి జరిగిన అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముత్యాల కోటేశ్వరరావు, వెలివెంటి సుబ్రహ్మణ్యం, బొడునడ రమేష్, గుడపాటి నాగేశ్వరరావు, ముత్యాల రమణమూర్తి, కనగాల రాంబాబు, ముదిగొండ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుల డిమాండ్లను పరిష్కరించి సమ్మెను నివారించాలి

<u>చుంచుపల్లి, జూలై 3 - ప్రభాతవార్త:</u>



గ్రామ పంచాయతీ కార్మికుల డిమాండ్ల పరిష్కరించి సమ్మెను నివారించాలని సీపీఐ జిల్లా కార్మిక సంఘం గౌరవ అధ్యక్షుడు వాసిరెడ్డి మురళి డిమాండ్ చేశారు. రాష్ట్ర జేఏసీ నిర్ణయం మేరకు ఈ నెల 6వ తేదీ నుంచి గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టే సమ్మె నోటీసులు ఎంపీడీవో మంగమ్మకు అందించారు. గ్రామాల అభివృద్ధికి, పారిశుధ్య నిర్వహణకు అహర్నిశలు శ్రమిస్తున్న పంచాయతీ కార్మికుల కనీస వేతన చట్టం ప్రకారం ఇవ్వాల్సిన రూ.26 వేలు ఇవ్వకుండా ఇబ్బందులు పాలు చేయడం దురదృష్టం అని అన్నారు. ఈ కార్యక్రమంలో దుంపల అమర్‌నాథ్, రామచంద్రుని కిషోర్, వంశీ, షరీఫ్, శ్రీకాంత్, సంపత్, ప్రవీణ్, దుర్గ, సలీం తదితరులు పాల్గొన్నారు.

## స్పోర్ట్స్‌స్కూల్‌లో ప్రవేశానికి మండల స్థాయి ఎంపికలు

<u>జూలూరుపాడు, జూలై 3 - ప్రభాతవార్త:</u>



మండల విద్యాశాఖాధికారి జి.వెంకట్ ఆధ్వర్యంలో హకీంపేట స్పోర్ట్స్ స్కూల్‌లో ప్రవేశానికి మండల స్థాయిలో ఎంపికలను సోమవారం నిర్వహించారు. 4,5 తరగతులు చదువుతున్న పిల్లలు ఈ ఎంపికల్లో పాల్గొన్నారు. పిల్లలు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని, క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జూలూరుపాడు హైస్కూల్ హెచ్ఎం శ్రీనివాసరావు, పీడీలు అరుణకుమారి, పీటీలు లక్ష్మణ్, ఆర్‌పీ సాంబశివరావులు పాల్గొన్నారు.

## ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

<u>జూలూరుపాడు, జూలై 3 - ప్రభాతవార్త:</u>



స్థానిక శిరిడీ సాయి బాబా మందిరంలో సోమవారం గురు పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం మామిడి తోరణాల అలంకరణ అనంతరం బాబాకు పంచామృతాలతో అభిషేకం ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ పూజారి శ్రీరామచంద్రమూర్తి మంత్రోచ్చరణాల నడుమ కార్యక్రమాలు నిర్వహించారు. వివిధ గ్రామాల నుంచి భక్తులు, మహిళలు పూజల్లో పాల్గొన్నారు.

## ఈఎంఆర్ఐలో ఉద్యోగ నియామకాలు

<u>కొత్తగూడెం క్రైం, జూలై 3 - ప్రభాతవార్త:</u>

ఈఎంఆర్ఐ (102) సంస్థలో క్యాప్టెన్ (డ్రైవర్) ఉద్యోగాల కోసం ఆసక్తి ఉన్న అభ్యర్థుల నుంచి ధరఖాస్తులు ఆహ్వానించడం జరుగుతుంది. ఆసక్తి ఉన్న అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లను, ఒక జిరాక్సు సెట్‌ను వెంట తీసుకొని ఇంటర్వ్యూకి హాజరుకావాలని, తప్పనిసరిగా పదవ తరగతి పాసై ఉండాలని, ఎత్తు 5.4 అంగుళాలు ఉండాలని, వయస్సు 22 నుంచి 35 సంవత్సరాల మధ్య ఉండాలి. ఎల్ఎంవీ బ్యాడ్జ కలిగి ఉండవలెనని, అనుభవం కనీసం లైసెన్సుపై 3 సంవత్సరాలు అనుభవం కలిగి ఉండాలని, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పనిచేసే అవకాశం ఉంటుందని, భద్రాచలం ప్రభుత్వ ఆస్పత్రిలో ఉదయం 10 నుంచి మద్యాహ్నాం 3 గంటల వరకు ఈ ఇంటర్వ్యూలు జరుగుతాయని జిల్లా ప్రోగ్రాం మేనేజర్ భూమా నాగేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. మరింత సమాచారం కోసం 9121003246 నంబర్‌కు సంప్రదించాలని కోరారు.

## సహకార సంఘంలో వరి విత్తనాలు విక్రయం

<u>జూలూరుపాడు, జూలై 3 - ప్రభాతవార్త:</u>

స్థానిక సహకార సంఘ కార్యాలయంలో మంగళవారం నుంచి రైతులకు వరి విత్తనాలను విక్రయించనున్నట్లు సహకార సంఘం చైర్మన్ లేళ్ల వెంకటరెడ్డి పేర్కొన్నారు. బీపీటీ 2504 విత్తనం 25 కేజీల బస్తా రూ.937.50 ఉందని, విత్తనాలు కావాల్సిన రైతులు ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్సు కాపీలను మండల వ్యవసాయ శాఖ అధికారులకు అందజేసి కూపన్లు పొందాలని చెప్పారు. ఈ అవకాశాన్ని మండలంలోని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఏరియాజీఎంకు చైర్‌పర్సన్ దంపతుల సన్మానం

<u>కొత్తగూడెం, జూలై 3 - ప్రభాతవార్త:</u>



సింగరేణి కొత్తగూడెం ఏరియా జీఎంగా ఇల్లెందు నుంచి వచ్చిన శాలెంరాజును కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ, 11మెన్ కమిటీ మెంబర్ కాపు కృష్ణ దంతపులు ఘనంగా సన్మానించారు. గజమాలతో సన్మానించి గతంలో ఆయన ఇక్కడ పనిచేసిన సమయంలో చేసిన సేవా కార్యక్రమాలను గుర్తు చేసుకున్నారు. జీకేవోసీ పీవోగా ఉండి ఇల్లెందు ఏరియాకు పదోన్నతిపై జీఎంగా వెళ్లిన ఆయన మరలా కొత్తగూడెం ఏరియాకు జీఎంగా రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజేశ్వరరావు, జోసెఫ్, మురాద్, రవికుమార్, బూర్గుల రాంసింగ్, మైన్ కమిటీ మెంబర్లు గురుస్వామి, అక్బర్ పాషా, కేవీ రమణ, లక్ష్మణ్‌రావు, రాజీర్, ఈశ్వర్‌లు పాల్గొన్నారు.

## ప్రత్యేక అవసరాల పిల్లల పాఠశాలను ప్రారంభించిన ఎంఈవో

<u>లక్ష్మీదేవిపల్లి, జూలై 3 - ప్రభాతవార్త:</u>



మండలంలోని శ్రీనగర్‌కాలనీ పంచాయతీ లోని ఇందిరానగర్ కాలనీలో సోమవారం ప్రత్యేక అవసరాల పిల్లల పాఠశాల (భవిత సెంటర్)ను కొత్తగూడెం ఎంఈవో జుంకీలాల్ ప్రారంభించారు. ఇందిరాకాలనీ ప్రభుత్వ పాఠశాలకు అనుబంధంగా ఏర్పాటు చేసిన ఈ భవిత సెంటర్ ప్రత్యేక అవసరాల పిల్లల కోసం ప్రభుత్వం సరికొత్త సామాగ్రిని కూడా పంపించింది. ఈ కేంద్రంలో ఇద్దరు టీచర్లతో పాటు ఒక కేర్ టేకర్ కూడా ఉంటారు. గురు పౌర్ణమి సందర్భంగా జరిగిన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎంఈవో జుంకీలాల్‌ను ఘనంగా సన్మానించారు. ఇందిరాకాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం జ్యోతిరాణి సారధ్యంలో టీవీపీఎస్ అధ్యక్షుడు గుండపనేని సతీష్, ఉప సర్పంచ్ లగడపాటి రమేష్, ముజాహిద్ పాషా, చాంద్‌పాషా, గుమలాపురం సత్యనారాయణ, భవిత టీచర్ జానకీ, అంగన్‌వాడీ టీచర్లు పుష్ప, అంజలి, కేర్ టేకర్ రాధిక, మణెమ్మ పాల్గొన్నారు.

# 2009 విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయాలి

**- ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడీపై కలెక్టర్‌కు ఫిర్యాదు**

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, జూలై 3 - ప్రభాతవార్త:*



జిల్లాలోని ప్రైవేట్ విద్యాసంస్థలు ఫీజుల పేరుతో తల్లిదండ్రులను నిలువుదోపిడీ చేస్తున్నాయని, ఖచ్చితంగా పాఠశాలల్లో 2009 విద్యాహక్కు చట్టం అమలు జరిగేలా చూడాలని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు. సోమవారం ఐడీవోసీలో జరిగిన గ్రీవెన్స్‌డేలో పాల్గొని కలెక్టర్‌కు వినతి పత్రాన్ని అందించారు. జిల్లాలో విద్యాసంస్థలు నిబంధనలకు విరుద్దంగా ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేస్తున్నాయని ఆరోపించారు. విద్యాసంస్థలు నిబంధనలను తుంగలో తొక్కి అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయని, ప్రైవేట్ విద్యా సంస్థల వారు ఇచ్చే మామూళ్లకు అలవాటు పడిన విద్యాశాఖ అధికారులు ప్రైవేట్ విద్యా సంస్థల ఫీజుల విషయమై ఎలాంటి నియంతత్రణ లేకపోవడంతో విద్యార్థులు, తల్లిదండ్రుల నుంచి లక్షలు వసూలు చేస్తున్నారని అన్నారు. 2009 విద్యాహక్కు చట్టం ప్రకారం 25 శాతం సీట్లు ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగులకు ఉచిత విద్య అందించాలనే నిబంధనలను ప్రైవేట్ విద్యాసంస్థలు ఏవీ పాటించడం లేదని అన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థల్లో విద్యార్థులు అడ్మీషన్ నంబర్‌తో కూడిన నోటీసు బోర్డులో పెట్టాల్సి ఉందని గురునత చేశారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ బాధ్యతలు తీసుకొని ప్రతీ ప్రైవేట్ విద్యా సంస్థలకు నోటీసులు అందించి నిబంధనలు పాటించని ప్రైవేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకుంటే తప్ప ఈ విద్య దోపిడీని అరికట్టలేమని అన్నారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో జెట్టి ఆనందరావు, జర్పుల కల్యాణ్, గుగులోత్ రాహుల్, తుమ్మ వంశీ, నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

## 11వ వేజ్‌బోర్డు కొత్తవేతనాలు అమలు పట్ల హర్షం

*కొత్తగూడెం, జూలై 3 - ప్రభాతవార్త:*



11వ వేజ్‌బోర్డు కొత్త వేతనాలు అమలు పట్ల బీఎంఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. లాభసాటి వేతన ఒప్పందం సాధించిన ఘనతలో కీలకపాత్ర బీఎంఎస్‌దేనని కొనియాడారు. ఇప్పటికైనా సీఎం కేసీఆర్ హామీలు అమలు చేయాలని, కార్మికులకు సొంతింటి కల పథకం, మారుపేర్లు క్రమబద్దకరించాలని, కార్మికుల ఇన్‌కంట్యాక్స్, రాయల్టీ ట్యాక్స్ నుంచి కార్మికులకు చెల్లించాలని ఏబీకేఎంఎస్ బీఎంఎస్ కార్యదర్శి మాధవ్‌నాయక్ డిమాండ్ చేశారు. సత్తుపల్లిలోని సమంత సీఎస్‌పీలో ఉదయం గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. కొత్త జీతాలు తీసుకుంటున్న కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. 11వ వేజ్‌బోర్డు చారిత్రాత్మక ఒప్పందంలో బీఎంఎస్ కేంద్ర నాయకులు కోల్ సెక్టార్ ఇంచార్జి లక్ష్మారెడ్డి నాయకత్వంలో కీలకంగా పెద్దన్న పాత్ర పోషించారని, 19 శాతం మినిమం గ్యారెంటీ బెనిఫిట్, 25 శాతం అలవెన్సులపై పెరుగుదల సాధించి మొదటి కేటగిరి కార్మికులకు నికర పెరుగుదల నెలకు 10 వేల నుంచి రూ.12776, ఏ1 క్యాడర్ కార్మికులకు నికర పెరుగుదల నెలకు రూ.23,228 నుంచి రూ.32 వేల వరకు పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంంలో టీఎస్ పవన్‌కుమార్, సంగం చందర్, నాగప్రసాద్, ఆనంద్, నాగేశ్వరరావు, వీఎన్ మూర్తిలు పాల్గొన్నారు.

## నూతన జీఎం సెక్యూరిటీకి స్వాగతం పలికిన రజాక్

*కొత్తగూడెం, జూలై 3 - ప్రభాతవార్త:*



సింగరేణి జీఎం (సెక్యూరిటీ)గా బాధ్యతలు చేపట్టి తొలిసారిగా ఏరియాలోని సెక్యూరిటీ కార్యాలయానికి వచ్చిన జీఎం సెక్యూరిటీ బీఆర్ దీక్షితులును టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ ఆధ్వర్యంలో ఎస్ఎస్‌వో రమణారెడ్డి, సెక్యూరిటీ సిబ్బంది స్వాగతం పలికారు. ఏరియాలో ఉన్న సెక్యూరిటీ చెక్‌పోస్టులను తనిఖీ చేశారు. ఆయన వెంట ఎస్‌వోటు జీఎం వేణుమాధవ్, పిట్ సెక్రటరీ సుద్దాల నర్సింగం, మోహన్‌రెడ్డి, రామసుబ్బారావు, రాజయ్య, త్రిపాటి, హనోక్ రాజు, చంద్రమోహన్, సుబ్బారావు, సురేష్, రెహమాన్, హరీష్‌లు పాల్గొన్నారు.

## జనగర్జన సభను విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు: ఎడవల్లి

*కొత్తగూడెం మున్సిపాలిటీ, జూలై 3 - ప్రభాతవార్త:*



జనగర్జన సభను విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికి టీపీసీసీ జనరల్ సెక్రటరీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులకు అభిమానులకు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులకు, ఐఎన్‌టీయూసీ నాయకులకు సభకు వచ్చిన ప్రతీ ఒక్కరికీ ప్రత్యేక ధననయవాదాలు తెలిపారు. దేశ చరిత్రలో కనీవినీ ఎరుగని విధంగా ప్రజలు అభిమానంతో వెళ్తుండగా తెలంగాణ సీఎం కేసీఆర్ అధికార మదంతో పోలీసులను అడుగడుగునా పెట్టి వాహనాలను ఆపి సభకు వెళ్లకుండా ఆపి ప్రజలను అనేక ఇబ్బందులకు సమవేద దండోపాయాలుగా ప్రయత్నాలు చేసిన ప్రజలకు కాంగ్రెస్ పార్టీ మీద ఉన్న అభిమానాన్ని, ఆప్యాయతను కేసీఆర్ ఎత్తుగడలను తిప్పి కొట్టారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే వృద్దులు, వితంతువులకు ప్రతీ నెలా రూ.4 వేలు పెన్షన్ అమలు చేస్తామని ఈ జనగర్జన సభ సందర్భంగా రాహుల్‌గాంధీ స్పష్టమైన హామీ ఇచ్చారని అన్నారు. ప్రజలు కేసీఆర్‌ను గద్దె దించి కాంగ్రెస్‌కు పట్టం కట్టాలని కోరారు.

## దళితబంధు పథకాన్ని సమగ్రంగా అమలు చేయాలి

*లక్ష్మీదేవిపల్లి, జూలై 3 - ప్రభాతవార్త:*



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దళితబంధు పథకాన్ని సమగ్రంగా అమలు చేయాలని, అరకొరగా కొద్ది మంది దళితులకు దళితబంధు మంజూరు చేసి చేతులు దులుపుకుంటే సరిపోదని సీపీఐ అనుబంధ దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు సలిగంటి శ్రీనివాస్ అన్నారు. డీహెచ్‌పీఎస్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా సోమవారం కొత్తగూడెం, చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి మండలాల తహసీల్దార్ కార్యాలయల ఎదుట ధర్నా నిర్వహించారు. అధికారులకు వినతి పత్రాలు అందించారు. దళితబంధు పథకం అమలులో తీవ్ర జాప్యం జరుగుతోందని, పథకం కోసం లక్షలాది నిరుపేద దళిత కుటుంబాలు ఎదురుచూస్తున్నారన్నారు. తొలిదఫా, రెండో దఫా పథకం మంజూరు చేసి చేతులెత్తేసే పరిస్థితులు కనిపిస్తున్నాయని, ఈ పథకాన్ని రద్దు చేస్తూ దళితులు బీఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన రీతిలో గుణపాఠం చెప్పేందుకు సిద్దంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో రత్నకుమారి, ధనలక్ష్మి, మందా నిర్మల, విజయలక్ష్మీలు పాల్గొన్నారు.




## ఈ నెల 6న జరిగే సమ్మెను జయప్రదం చేయండి

*చంద్రుగొండ, జూలై 3 - ప్రభాతవార్త:*



రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు ఈ నెల 6వ తేదీ నుంచి గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మెలో భాగంగా చంద్రుగొండ మండలంలోని 14 గ్రామ పంచాయతీల కార్మికులు, జేఏసీ ఆధ్వర్యంలో చంద్రుగొండ ఎంపీడీవో, ఎంపీవోలకు సమ్మె నోటీసు అందించారు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి, జేఏసీ కన్వీనర్ అమర్‌నాథ్, మహ్మద్ యూసుఫ్‌లు మాట్లాడుతూ... పంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీ మేరకు వేతనాలు చెల్లించాలని, 6వ తేదీన జరిగే సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు జాడి సురేష్, రామచంద్రుని కిషోర్ కుమార్, సలీం, సారయ్య, వాలు తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిస్టులు మరణించిన ప్రజల గుండెల్లో జీవించే ఉంటారు: సాబీర్‌పాషా

*చుంచుపల్లి, జూలై 3 - ప్రభాతవార్త:*



కమ్యూనిస్టులు మరణించినా కానీ వారు చేసిన పోరాటాలు ప్రజల గుండెల్లో జీవించే ఉంటాయని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అన్నారు. మండల పరిధిలోని త్రీ ఇంక్లైన్ నివాసం కామ్రేడ్ బరిగెల సాయిలు 70వ జయంతి ఉత్సవాలు ఆయన నివాసంలో జరిగాయి. ఈ సందర్భంగా ఆయన పాల్గొని కుటుంబ సభ్యులతో కేక్ కట్ చేయించారు. ఆయన చేసిన పోరాటాలను గుర్తు చేసుకున్నారు. గుత్తుల సత్య నారాయణ, సలిగంటి శ్రీనివాస్, పెయ్యాల రంగారావు, సత్యనారాయణ, మాటేటి గోపాల్, ఫయూం, తూముల శ్రీనివాస్, పాటి మోహన్, తాడి వెంకటరావు, మర్రి గోపి, గుగులోత్ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## దిగ్విజయంగా ముగిసిన జనగర్జన సభ

**- ధన్యవాదాలు తెలిపిన టీపీసీసీ మెంబర్ నాగా సీతారాములు**

*చుంచుపల్లి, జూలై 3 - ప్రభాతవార్త:*

సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పాదయాత్ర ముగింపు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్‌లో చేరిక సందర్భంగా ఖమ్మంలో ఎస్ఆర్ గార్డెన్ వెనుక వంద ఎకరాల స్థలంలో తెలంగాణ జనగర్జన పేరిట ఏర్పాటు చేసిన బహిరంగ సభ విజయవంతం అవడంతో సక్సెస్ మీట్ పేరిట మండలంలోని విద్యానగర్ పంచాయతీలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టీపీసీసీ మెంబర్ నాగా సీతారాములు మాట్లాడారు. మండలం నుంచి జనగర్జనకు భారీ సంఖ్యలో ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలి వచ్చారని, సభ విజయవంతానికి తమవంతుగా తోడ్పాటును అందించారని అన్నారు. వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. జనగర్జనలో పాల్గొన్న ప్రతీ ఒక్కరికీ పేరుపేరున కృతజ్ఞతలు తెలిపారు. చింతలపూడి రాజశేఖర్, మడిపల్లి శ్రీనివాసులు, ఎండీ కరీంపాషా, లోశెట్టి నాగార్జున, అమడగాని జయప్రకాష్, లక్ష్మణ్, చిమట నాగేశ్వరరావు, శ్రీకుమార్‌లు పాల్గొన్నారు.

# రయ్..రయ్ బాబోయ్ మైనర్ డ్రైవింగ్

## -యథేచ్ఛగా వాహనాలు నడుపుతున్న మైనర్లు.

*మణుగూరు రూరల్,.జూలై 03 ప్రభాతవార్త:*



రయ్..రయ్,,మంటూ మైనర్లు రోడ్లపై దుమ్ము రేపుతున్నారు. వారి వాహనల వేగానికి పాదచారులు, ద్విచక్ర వాహనదారులు బెంబేలెత్తుతున్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని చట్టాలు చెబుతున్నా అవి కొంతమంది మైనర్ల తల్లిదండ్రులకు పట్టడం లేదు. తమ బిడ్డ బండి తోలుతున్నాడనే మురుపే తప్ప జరగరానిది జరిగితే ఎదుర్కోనే పరిణామాలపై ఆందోళన పడటం లేదు. దీంతో రోడ్లపై మైనర్లు దూసుకుపోతున్నారు. పోలీసుల నిఘా గట్టిగా ఉన్నా..ముఖ్యంగా మణుగూరు పట్టణ ప్రధాన రహదారి, సమితిసింగారం ప్రాంతాల రహదారుల్లో వేగాన్ని అంచనా వేయకుండా ,ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా వీరు ప్రమాదాలకు గురికావడమే కాకుండా ఎదురుగా వస్తున్న వాహనదారుడికి ప్రమాదం జరిగేలా ఇషా ్టనుసారంగా డ్రైవింగ్ చేస్తున్నారు. మణుగూరు మండల కేంద్రంలో మైనర్ బాలికలు సైతం ద్విచక్ర వాహనాలు నడుపుతూ హల్‌చల్ చేస్తున్నారు. ముందుగా తల్లిదండ్రులు రవాణా చట్టంపై అవగాహన పెంచుకోవాలి. మైనర్లకు బైక్ ఇచ్చి జరగరానిది ఏదైనా జరిగితే తండ్రిపై కేసు నమోదు చేస్తారు. అంతేకాదు శిక్ష కూడా ఉంటుంది. వాహనం ఇచ్చే ముందు అర్హులా కాదా అనేది తెలుసుకోవాలి. పిల్లలు మారం చేయడం,గారం చేస్తున్నారని బైక్ ఇచ్చి వారికి ఆపదలో నెట్టుతు న్నారు. మైనర్ వాహనం నడిపి ఇతరుల మరణానికి కారణమైతే జువైనల్ యాక్ట్ కింద కేసు విచారించి వాహర రిజిస్ట్రేషన్ రద్దు చేయడంతో పాటు రూ.25వేలు జరిమాన విధిస్తారు. వాహనం ఇచ్చిన తండ్రికి 3ఏళ్ళు జైలు విధించే అవకాశం ఉంది. బైకులకు లైసెన్స్ లేకుండానే కొంతమంది యువకులు రేసులు నిర్వ హిస్తున్నాట్లు సమాచారం. మైనర్ పిల్లల విషయంలో తల్లిదండ్రులు పట్టింపుగా లేకపోతే అనవసరంగా జైలు కెళాల్సి వస్తోందని పోలీసులు అవగాహన కల్పిస్తున్నప్పటికి పెడచెవిన పెడుతున్నారు. ఇప్పటికైనా తల్లి దండ్రులు స్పందింకపోతే ..పట్టుబడితే చర్యలు తప్పవని మణుగూరు పోలీసులు డీఎస్పి రాఘవేంద్రరావు,సిఐ.ముత్యం రమేష్‌లు హెచ్చరిసు_న్నారు.

## ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

*అశ్వాపురం,జులై03,ప్రభాతవార్త.*



గురుపౌర్ణమిని పురస్కరించుకొని మండలకేంద్రంలోని సాయిబాబా ఆలయంలో,కాలువబజార్‌లోని షిర్డి సాయినాధుని ఆలయంలో,పాలవాగు సమీపంలోని సాయిబాబా అలయంలో భక్తులు వేడకలను ఘనంగా నిర్వహించారు.సోమవారం తెల్లవారుఝామునుండే సాయిబాబా ఆలయాలకు భక్తులు బారులు తీరారు.ఈ సందర్భంగా బాబాలకు పాలాభిషేకం,పంచామృతాభిషేకం,సహస్ర గులాబి అభిషేకం, ప్రత్యేకపూజలు నిర్వహించారు.అనంతరం భక్తులకు అన్నదానకార్యక్రమం ఏర్పాటుచేశారు. కాలువబజార్‌లో మధ్యాహ్నం ఎంపీపీ ముత్తినేని సుజాత,వాసు దంపతులు 200మంది భక్తులకు అన్నదానం నిర్వహించారు.

**ఎంపీపీ,ధర్మకర్త సత్యప్రకాష్ దంపతులకు సన్మానం:** గురుపౌర్ణమి పూజా కార్యక్రమాలలో పాల్గొన్న లయన్స్‌క్లబ్ ఆఫ్ మణుగూరు సభ్యులు ఎంపీపీ ముత్తినేని సుజాతను, ఆలయ ధర్మకర్త సత్యప్రకాష్ దంపతులను ఘనంగా సన్మానించారు. లయన్స్‌క్లబ్ ఆఫ్ మణుగూరు ప్రెసిడెంట్ గాజుల పూర్ణచందర్‌రావు, సెక్రటరీ మీరాహుస్సేన్, ట్రెజరర్ అడబాల నాగేశ్వర్‌రావు,డిసి రమేష్‌కుమార్, జాయింట్ సెక్రటరీ శ్రీనివాస్, ఏనుగుల శ్రీనివాస్, గాజుల శ్రీదేవి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అధికారంలోకి వస్తుంది

### కాంగ్రెస్ జన గర్జన సభ సక్సెస్

*కరకగూడెం,ప్రభాతవార్త:*



కరకగూడెం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ అధ్యక్షతన ఖమ్మం కాంగ్రెస్ జనగర్జన సభ సక్సెస్ ప్రస్ మీట్ నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.ముందుగా జరిగినటువంటి తెలంగాణ జనగర్జన సభను విజయవంతం చేసిన మండల ప్రజలకు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులకు అభిమానులకు కార్యకర్తలకు యూత్‌కాంగ్రెస్ నాయకులకు మహిళలకు ఐఎన్‌టియూసీ నాయకులకు అనుబంధ సంఘాలకు ధన్యవాదాలు తెలిపారు.ఆదివారం జరిగిన జనగర్జన సభకు కనీ వినీ ఎరుగని రీతిలో ప్రజలు సభకు వెళుతుండగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అధికార మధంతో పోలీసులను పట్టి అడుగడున వాహనాలను ఆపి సభకు వెళ్లకుండా ప్రజలను అనేక ఇబ్బందులకు గురిచేసిన అభిమానంతో సభకు వచ్చి విజయవంతం చేశారు.తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు.కార్యక్రమంలో యువజన అద్యక్షుడు కునుసోత్ సాగర్,మహిళా అధ్యక్షురాలు చందా వెంకటరత్తమ్మ,భట్టుపల్లి సర్పంచ్ తోలెం నాగేశ్వరరావు,షేక్ రఫి,కోరగట్ల విశ్వనాధం,పోలొబోయిన సీతారంబాబు,ఎర్ర సురేష్,జలగం కృష్ణ,గొగ్గలి రవి తధితరులు పాల్గొన్నారు.

## అధిక ఫీజులు వసూళ్లు చేస్తున్న ప్రైవేట్ స్కూల్స్‌పై చర్యలు తీసుకోవాలి

### -తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు వర్సా శ్రీనివాస్

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 03 :*



మణుగూరు మండలంలో అధిక ఫీజులు వసూళ్లు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఎంఈవో కార్యాలయంలో సోమవారం వినతి పత్రం అందజేశారు. కొందరు నిరుపేద వర్గాల పిల్లలను ఇబ్బందులకు గురి చేస్తూ ముక్కుపిండి అధిక ఫీజులు వసూళ్లు చేస్తున్నారని, అనుమతులు లేకుండా పాఠశాలలను నుడుపుతున్నారని పేరు ఒకటి, అనుమతి మరొక స్కూల్ పేరుతో ఉంటుందని వారిపై చర్యలు తీసుకోవాలని తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు వర్సా శ్రీనివాసరావు కోరారు. అనుమతులు లేకుండా పేరు మార్పిడితో ప్రైవేట్ పాఠశాలలు నిర్వహిస్తున్న నిర్వహకులపై కేసులు నమోదు చేసి స్కూళ్ల గుర్తింపు రద్దు చేయాలన్నారు. నిరుపేద వర్గాల పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించుకోవాలని సూచించారు. మండల అధ్యక్షులు పడిగె నారాయణ, కొమురం రాంమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కళాకారుల కళోత్సవం విజయవంతం చేయాలి

### మణుగూరు ఏరియా సింగరేణి కళాకారులు

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 03 :*



సింగరేణి కళాకారుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో గోదావరిఖనిలో నిర్వహించతలపెట్టిన కళోత్సవం జయప్రదం చేయాలని సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా కళాకారులు కోరారు. సోమవారం స్థానిక సీఈఆర్ క్లబ్‌లో సింగరేణి కళాకారుల ఆధ్వర్యంలో కళోత్సవ కార్యనిర్వాహక సమావేశం నిర్వహించారు. అన్ని ఏరియాల సింగరేణి ఉద్యోగుల కళాకారుల సంయుక్తంగా నిర్వహిస్తున్న కళోత్సవంలో పాల్గొని జయప్రదం చేయాలని శ్రీరాంపూర్ ఏరియా సీనియర్ సింగరేణి కళాకారులు జీ.రాజలింగు, ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు పి.సతీష్‌కుమార్, ప్రధాన కార్యదర్శి జలపతిలు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్.డేవిడ్‌రాజ్, పవన్‌కుమార్, సురేందర్, నర్సయ్య, జే.శ్రీనివాస్, కే.శ్రీనివాస్, దీపక్, రాజ్‌కుమార్, శంకర్, హరినాథ్‌బాబు, రవి, అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

## జీపీఎస్ పాఠశాలలో చదువుతున్న విద్యార్ధిని, విద్యార్ధులకు అన్ని వసతులు కల్పిస్తున్నాం

### -ఏపీవో (జనరల్), ఇంచార్జ్ డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారి డేవిడ్‌రాజ్

*భద్రాచలం, ప్రభాతవార్త :*



గిరిజన సంక్షేమ శాఖ జీపీఎస్ పాఠశాలలో చదువుతున్న బాలబాలికలకు చక్కటి విద్యాభోధనతో పాటు వారికి అన్ని వసతులు కల్పించడం జరుగుతుందని ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ ఇంచార్జ్, డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారి డేవిడ్‌రాజ్ అన్నారు. సోమవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో జీపీఎస్ పాఠశాలలో చదువుతున్న చిన్నారులకు బాల్యం నుండి విద్యావ్యవస్థను పటిష్టపరుచుటకు చదువుకు ఉపయోగపడే పలకలు, నోట్ పుస్తకాలు, పెన్సిళ్ళు, స్కేల్స్, జామెంట్రీ బాక్కులు, వాటర్ బాటిల్స్ సంబంధించిన టెండర్ ప్రక్రియను జిల్లాలోని అనుభవిజ్ఞులైన ఐదు ఏజెన్సీ దారుల సమక్షంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కమిటీ ద్వారా ప్రక్రియను ప్రారంభించారు. ఏజెన్సీ దారులు టెండర్‌లో చూపిన వస్తువుల యొక్క రేటు ప్రకారం తక్కువగా కోడ్ చేసిన ఏజెన్సీ దారులకు అప్పగించడం జరిగిందని, ఏజెన్సీ దారులు కమిటీ సభ్యులు సమక్షంలో చూపిన శాంపిల్స్ ప్రకారం జిల్లాలోని 219 జీపీఎస్ పాఠశాలలకు, ఆ వస్తువులనే సంబంధిత పాఠశాలకు సరఫరా చేయాలని, ఏ పాఠశాల నుండైనా నాసిరకం వస్తువులు సరఫరా చేశారని, మా దృష్టికి వస్తే కమిటీ సభ్యుల సమక్షంలో నిర్ణయం తీసుకుని, ఆ ఏజెన్సీ దారులకు శాఖాపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, ఇంకా ఎక్కడ టెండర్ దాఖలు చేయకుండా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. డీఎంజీసీసీ విజయ్‌కుమార్, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, ఏసీఎంవో రమణయ్య, ఏటిడీవో నర్సింగరావు, డీడీ ట్రైబల్ వెల్ఫేర్ కార్యాలయం సిబ్బంది వెంకటరమణ, నారాయణ, ఏజెన్సీ దారులు, తదితరులు పాల్గొన్నారు.

## చదువులో వెనుకబడిన విద్యార్ధుల పట్ల శ్రద్ద వహించాలి: డీఈవో

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, జూలై 3 - ప్రభాతవార్త:*



చదువులో వెనుకబడిన విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు బాగా శ్రద్ద వహించాలని డీఈవో సోమశేఖరశర్మ అన్నారు. బాబూక్యాంప్ హైస్కూల్‌ను ఆయన సోమ వారం సందర్శించారు. పాఠశాల ఉపాధ్యాయులను పదవ తరగతి గదిలోకి పిలిపించి విద్యార్థులను సబ్జెక్టుల వారీగా ప్రతిభా సామర్థ్యాలను పరిశీలించారు. గణితం, తెలుగు, సాంఘికశాస్త్రం సమాధానాలు రాబట్టారు. చదువులో కొంతమంది విద్యార్థుల వెనుకబడి ఉన్నట్లుగా గుర్తించారు. వీరికి అధనంగా ఒక గంట ప్రత్యేక తరగతులు నిర్వహించాలని హెచ్ఎం మధురవాణిని ఆదేశించారు.

# వైభవోపేతంగా దమ్మక్క సేవా యాత్ర

## -ఆకట్టుకున్న గిరిజనుల సాంస్కృతిక నృత్యాలు



**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో గిరిజన సేవా యాత్ర (పోకల దమ్మక్క సేవా యాత్ర)సోమవారం వైభవోపేతంగా జరిగింది. ఆషాడ శుద్ధ పౌర్ణమిని పురస్కరించుకుని పోకల దమ్మక్క సేవా యాత్ర సేవా యాత్ర నిర్వహించినట్లు కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి, అర్చకస్వాములు తెలియజేశారు. దేవస్థానంలోని బేడా మండపం వద్ద గిరిజనుల సాంస్కృతిక నృత్యంమైన కొమ్ము నృత్యం భక్తులను



కాయ కొట్టి సేవా యాత్రను ప్రారంభించారు. భద్రాద్రి రాములవారిని గుర్తించిన శబరి శ్రీస్వామి వారికి పండ్లను తినిపిస్తున్న చిత్రపటాన్ని చేతపట్టుకుని గిరిప్రదక్షణ గావించి భద్రాచలం పురవీధులలో యాత్రను కొనసాగించారు. యాత్రలో భాగంగా వివిధ ప్రదేశాలలో ఉన్న భక్తశ్రీరామదాసు, తూము నర్సింహాదాసు, పోకల దమ్మక్క, తానీషా విగ్రహాలను పూలమాల వేసి పూజలు చేశారు. ఈ సందర్భంగా దేవస్థాన కార్యనిర్వహణాధికా ఎల్.రమాదేవి మాట్లాడుతూ .. గిరిజన భక్తులందరికి అన్నప్రసాదం, సకల సౌకర్యాలు







మంత్రముగ్గులను చేసింది. నృత్యం చేస్తూ శ్రీస్వామి అంతరాలయం చుట్టూ ప్రదక్షణలు గావించారు. అదేవిధంగా వారు తీసుకువచ్చిన అటవీ ఫల, పుష్పాలను బేడా మండపంలో నిత్యకళ్యాణార్ధంలో వేంచేసి ఉన్న శ్రీసీతారామచంద్రస్వామి వార్ల ఉత్సమూర్తులకు సమర్పించారు. అనంతరం కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి దేవస్థానం ముఖద్వారం వద్ద గల ఆంజనేయస్వామి దేవాలయం పక్కన ఉన్న పోకల దమ్మక్క విగ్రహం వద్ద అర్చకస్వాములతో ప్రత్యేక పూజలు నిర్వహించి హారతి పట్టి కొబ్బరి ఏర్పాటు చేయడం జరిగిందని, వచ్చిన గిరిజనులను తిరిగి వారిని వారి స్వగ్రామాలకు పంపించే బాధ్యత కూడా దేవస్థానందేనని తెలియజేశారు.

# ప్లాంటేషన్‌లో మొక్కలు నరికిన వారిపై కేసు నమోదు

**జూలూరుపాడు, జూలై 3 - ప్రభాతవార్త:** మండలంలోని చీమలపాడు రిజర్వు ఫారెస్టు పాపకొల్లు సెక్షన్ బీట్‌లో ఎన్ఎఫ్ఎం పథకం ద్వారా సుమారు పది హెక్టార్లలో అటవీ అధికారులు ప్లాంటేషన్ వేశారు. అయితే భోజ్యాతండాకు చెందిన కొంత మంది వ్యక్తులు ప్లాంటేషన్‌లో అక్రమంగా ప్రవేశించి మొక్కలను నరికి వేశారని ఫారెస్టు బీట్ ఆఫీసర్ రవి సమాచారం మేరకు అటవీ అధికారులు సంఘటనా స్థలానికి వెళ్లారు. సుమారు 1200 మొక్కలను నరికి వేశారని, ఆ మొక్కలను నరకవద్దు, మీరు బయటికి వచ్చేయండి అని చెప్పినా తమ మాట వినకుండా సదరు వ్యక్తులు ఈ మొక్కలను నరికివేశారంటూజూలూరుపాడు ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ ప్రసాదరావు పోలీసులకు ఫిర్యాదు చేశారు. జూలూరుపాడు ఎస్‌హెచ్‌వో గణేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.




# గురుపౌర్ణమి వేడుకల్లో మేయర్

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**



ఖమ్మం కార్పిరేషన్ పరిధిలో గల 26వ డివిజన్ బ్రాహ్మణ బజార్, వెంకటగిరి గేట్ సాయిబాబా మందిరం నందు సోమవారం గురుపౌర్ణమి సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజలలో ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, రాంబ్రహ్మంలు పాల్గొని దర్శించుకున్నారు. సాయినాధుని కరుణాకటాక్షాలు ఖమ్మం ప్రజలందరికీ బాబా వారి ఆశీస్సులు అంది సకాలంలో వర్షాలు కురిసి రైతులు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని మేయర్ దంపతులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దేవికారాణి, బ్రాహ్మణ బజాల్ ఆలయ చైర్మన్ రాజేశ్వరరావు, కమిటీ సభ్యులు నిమ్మల వెంకటేశ్వర్లు, సతీష్ శర్మ, మనోజ్, కార్తీక్, నాగ రామకృష్ణ, వెంకటగిరి గేట్ ఆలయ కమిటీ సభ్యులు రమేష్, చెన్న ప్రసాద్, సుగ్గుల వెంకటేశ్వరరావు, వెంకన్న, నాగభూషణం, నాగేశ్వరరావు, రాజేంద్రప్రసాద్, డివిజన్ ముఖ్య నాయకులు విజయలక్ష్మి, బాబా, మున్నా, శ్రీను, అసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# సద్గురు సాయినాధ్‌ని సేవలో మేయర్ నీరజ

**ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త :**



సోమవారం గురు పౌర్ణమి సందర్భంగా ఖమ్మం నగరంలోని మధురానగర్ కాలనీ నందు శ్రీశ్రీశ్రీ సద్గురు సాయినాధ్ ఆలయం నందు ఖమ్మం నగర్ మేయర్ పూనుకొల్లు నీరజ మరియు ఖమ్మం సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు తీర్ధప్రసాదాలు అందజేసారు. అనంతరం ఆలయం నందు భక్తులు కోసం ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కూరాకుల వల్లరాజు, నాయకులు, ఆలయకమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ బలం ఎంటో మారో మారు నిరూపితం అయింది

## తెలంగాణ జనగర్జనను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు

## జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త :**



పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ముగింపు కార్యక్రమంలో భాగంగా జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ జన గర్జన సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ధన్యవాదాలు తెలిపారు. సోమవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించిన ప్రజాభిమానాన్ని ఎవరూ అడ్డుకోలేరని తెలంగాణ జన గర్జన సభతో తేటతెల్లమైందని అన్నారు.




# గిరిజనుల దశాబ్దాల కల నెరవేరింది

**కేసీఆర్‌పాలన గిరిజన**

**సంక్షేమానికి స్వర్ణయుగం**

**ప్రభుత్వ విప్ రేగా కాంతారావు**

*కరకగూడెం,ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోడుభూముల పట్టాల పంపిణీ చేసిన రైతలకు ఇక నుండి రైతుబంధు,రైతుభీమా,ఉచిత విద్యుత్ పతకాన్ని వర్తించే విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు అన్నారు.సోమవారం కరకగూడెం మండల కేంద్రంలో అర్హులైన 16 గ్రామ పంచాయితీలకు చెందిన 1585 మందికి పోడు రైతులకు 4363 ఎకరాలకు సంభందించిన పోడు హక్కుపత్రాలను స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రభుత్వ విప్,పినపాక శాసన సభ్యులు రేగా కాంతారావు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రేగా కాంతారావు మాట్లాడుతూ..ఎన్నో ఏళ్లగా ఎదురు చూస్తున్న వారికి ప్రభుత్వం పోడు పట్టాలను అందజేసి పోడు పట్టాలతో పాటు రైతు బంధు,రైతు భీమా,ఉచిత కరెంటు, ప్రభుత్వ అన్ని ఫలాలకు హక్కుదారులుగా చేశారన్నారు.పినపాక నియోజక వర్గంవ్యాప్తంగా విడతల వారిగి పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో ఉన్నది అమలు చేసినట్లు మ్యానిఫెస్టోలో లేని పథకాలు కూడా చేపట్టినట్లు ఆయన తెలిపారు.గత 9 సంవత్సరాల్లో 18,519 కోట్లు గిరిజన సంక్షేమానికి ఖర్చు చేసినట్లు ఆయన తెలిపారు.రూపాయలు 72 వేల కోట్లు రైతుల ఖాతాల్లో నేరుగా రైతు బంధు పథకంతో జమా అయ్యాయన్నారు.రైతు బంధు నగదుబదిలీ రైతులపట్ల ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు..దక్షణ భారతదేశ ధాన్యాగారంగా తెలంగాణ రూపు దిద్దుకుందని ఇది ప్రభుత్వంచే పుష్కలమైన సాగునీరు కోతలు లేని కరెంటు,పంట పెట్టు బడిగా అన్నివసతుల కల్పనతో సాధ్యమైందన్నారు. ఈ కార్యక్రమంలో కరకగూడెం ఎంపీపీ రేగా కాళిక,స్థానిక సర్పంచ్ ఊకే రామనాథం,రెవిన్యూ అధికారులు ప్రజా ప్రతి నిధులు తధితరు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వైద్య పరీక్షలు

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 03 :*



మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో సోమవారం హాస్టల్ విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. మణుగూరు ఏజీహెచ్‌ఎస్ గర్ల్స్ హాస్టల్, ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలతోపాటు మరో హాస్టల్ నందు విద్యార్థులకు సికిల్ సెల్ అనిమియా రక్త పరీక్షలు నిర్వహించారు. ఆయా హాస్టల్స్, కళాశాలల్లో సుమారు 350 మంది విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహించినట్లు వైద్య సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రి జ్ఞాన పీఠం ప్రారంభం

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 03 :*



మండలంలోని జయశంకర్‌నగర్‌లో నూతనంగా నిర్మించిన గాయత్రి జ్ఞాన పీఠం సోమవారం ప్రారంభించారు. వ్యవస్థాపక ధర్మకర్త అక్కినేపల్లి వసంతాచార్యులు ఆధ్వర్యంలో జ్ఞానం పీఠం, వేదపాఠశాల, గోశాల ప్రారంభించి అనంతరం గురుపౌర్ణమి మహోత్సవ పూజలు నిర్వహించారు. సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యచారి, లయన్స్ క్లబ్ ఛార్టర్డ్ ప్రసిడెంట్ పిల్లారిశెట్టి హరిబాబు, విశ్వనాథగుప్తా, నెట్టం రాధాకృష్ణ, గంటా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీల్లో సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 03 :*



గ్రామపంచాయతీల్లో పని చేస్తున్న సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 6 నుండి నిరవధిక సమ్మె నిర్వహిస్తున్నట్లు ఐఎఫ్‌టీయూ, సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సమ్మె నోటీసు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎండీ గౌస్, వెంకటేశ్వర్లు, శంకర్, వీరన్న, రమేష్, వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇవ్వాలి

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 03 :*

పినపాక నియోజకవర్గంలోని జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇవ్వాలని కోరుతూ నేనుసైతం సోషల్ రెస్పాన్సిబులిటీ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు భూక్య ప్రసాద్ సోమవారం మణుగూరు తహసీల్దారను కలిసి వినతి పత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన హామీ ప్రకారం సొంత ఇంటి నిర్మాణ స్థలం హామీ నెరవేర్చాలని కోరారు. కెకె రావు, మమత, రాజేష్, మున్నా, తదితరులు పాల్గొన్నారు.

## జన గర్జన స్ఫూర్తితో మరింత ఉత్సాహంగా పని చేస్తాం

**-జన గర్జన ఫ్లెక్సీలు చించినవారిపై చర్యలు తీసుకోవాలి**

**-పినపాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కో-ఆర్డీనేటర్ కె.నాగేశ్వరరావు**

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 03 :*



జన గర్జన సభ విజయవంతం చేయాలని గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు చించినవారిపై చర్యలు తీసుకోవాలని ఖమ్మంలో జరిగిన జన గర్జన సభ విజయవంతం స్ఫూర్తితో మరింత రెట్టింపు ఉత్సాహంతో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని పినపాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కో-ఆర్డీనేటర్ కె.నాగేశ్వరరావు అన్నారు. ఆయన సోమవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. జన గర్జన సభకు వెళ్లకుండా అధికార పార్టీ కుట్రలు పన్ని పోలీసు చెక్ పోస్టులు పెట్టి గ్రామాల్లోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను భయబ్రాంతులకు గురి చేశారన్నారు. మణుగూరు పట్టణంలోని శివలింగాపురం గ్రామంలో జన గర్జన సభ ప్రచార ఫ్లెక్సీలు చించి కొందరు పైచాచిక ఆనందాన్ని పొందారన్నారు. అయినప్పటికీ అధికార పార్టీ ఎన్ని అడ్డంకులు సృష్టించిన రెట్టింపు ఉత్సాహంతో కాంగ్రెస్ శ్రేణులు జన గర్జన సభకు తరలి వచ్చి విజయవంతం చేశారన్నారు. సభకు తరలి వచ్చిన ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షులు పీరినాకి నవీన్, సత్యనారాయణ, లతీఫ్, లాలు, భరత్, నాగరాజు, శివ, చింటు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జనగర్జన సభను జయప్రదంచేసిన ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు

*అశ్వాపురం,జులై03,ప్రభాతవార్త.*

ఖమ్మంలో ఆదివారం జరిగిన తెలంగాణ జనగర్జన కాంగ్రెస్‌పార్టీ మహాసభను విజయవంతం చేసిన ప్రతిఒక ్కరికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఒరుగంటి బిక్షమయ్య కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనగర్జన సభను విఫలంచేసేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్ని కుట్రలు పన్నినా,ఆర్టీఏ అధికారులను.పోలీసులను అడుగడుగునా మోహరించి వాహనాలను ఖమ్మం వెళ్ళకుండా అడ్డుకున్నా రెట్టింపు ఉత్సాహంతో సభకు హాజరై విజయవంతం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు,కార్యకర్తలకు,పొంగులేటి అభిమానులకు పేరుపేరున కృతజ్ఞతలు తెలిపారు.

## కేజీబీవీ పాఠశాల ప్రహరీగోడకు శుంకుస్థాపన

*కరకగూడెం,ప్రభాతవార్త:*



కరకగూడెం మండలం బట్టుపల్లి పంచాయితీ పరిధిలోని కేజీబీవీ పాఠశాలకు 50 లక్షల రూపాయల ఎస్డీఎఫ్ నిధులతో మంజూరైన ప్రహరీగోడను సోమావారం తెలంగాణ ప్రభుత్వ విప్,పినపాక శాసన సభ్యులు రేగాకాంతారావు పనులకు శంకుస్థాపన చేశారు.అనంతరం విద్యార్థులతో మాట్లాడారు.హస్టల్‌లోని వసతులు,విద్యాభోధనపై ఆరా తీశారు.మంచిగా చదువుకొని తల్లిదండ్రులకు చదువుకున్న పాఠశాలకు మంచి పేరు.తీసుకరావాలని సూచించారు.విద్యార్థులకు మంచిబోధన నేర్పించాలని ఎస్‌వో శ్రీదేవికి ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ రేగా కాళిక,ఉపాధ్యాయులు,ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

## బ్రిడ్జిని ప్రారంభించిన ఎమ్మెల్యే రేగా

*కరకగూడెం,ప్రభాతవార్త:*

తెలంగాణ ప్రభుత్వ విప్,పినపాక శాసన సభ్యులు,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్‌పార్టీ అద్యక్షులు రేగా కాంతారావు,సోమవారం కరకగూడెం మండల పర్యటనలో భాగంగా రేగళ్ల బీటిరోడ్ నుండి పడిగాపురం రహదారిపై ఎస్‌డిఎఫ్ నిధులతో సుమారు 3 కోట్ల రూపాయలు వ్యయంతో నిర్మించి బ్రిడ్జిని స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే పల్లెలు అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు.గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు గత పాలకులు మాటలు తప్పా చేసిందేమీ లేదన్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలోనే ప్రతి గ్రామానికి బిటి,సీసీరోడ్లు తాగ్రునీరు,24 గంటల విద్యుత్,ఇవే కాకుండా పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారు.ప్రజల అభివృద్ధి కోరకు నిరంతరం పనిచేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి అండగా ఉండాలన్నారు.






## మతోన్మాదం నుంచి దేశాన్ని, రాజ్యాంగాన్ని రక్షించుకుందాం



ఇల్లెందు, ప్రభాతవార్త : పూర్వీకులు ఎన్నో త్యాగాలు చేసి స్వాతంత్ర్యాన్ని సంపాదిస్తే దేశంలో సామాజిక, ఆర్థిక, రాజకీయ తదితర అన్ని రకాల అభివృద్ధి ఫలాలు అన్ని వర్గాల ప్రజలకు సమానంగా అందించి సామాజిక న్యాయం సాధించి ఆత్మగౌరవంతో బతకాలని కలలు కన్నారని భారత్ బచావో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మల్లెల రామనాథం అన్నారు. భారత్ బచావో సమావేశం సోమవారం ఇల్లెందులోని పెన్షనర్స్ భవన్‌లో పెన్షినర్స్ అసోసియేషన్ అధ్యక్షులు స్వామిదాసు అధ్యక్షతన సమావేశం జరిగింది. కుల, మత ప్రసక్తి లేని లౌకిక భారత రాజ్యాంగాన్ని మనకు అందించారని, నేటి పాలకులు రైతుల, నిరుద్యోగుల, కార్మికుల బతుకులను బజారు పాలు చేస్తూ ప్రజాసమస్యలను గాలికి వదిలి మత ఉన్మాదాన్ని రెచ్చగొట్టి కలిసిమెలిసి జీవిస్తున్న వివిధ మతాల ప్రజల మధ్య చిచ్చు పెడుతున్నారని అన్నారు. అంటరాని తనపు దుర్మార్గపు మనువాదాన్ని తేవాలని పావులు కదుపుతున్నారని తెలపారు. ప్రమాదకర పరిస్థితిలో దేశాన్ని భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత దేశభక్తి కలిగిన ప్రజలపై ఉందన్నారు. ఈనెల 8న ఇల్లెందులోని పెన్షనర్స్ భవన్‌లో జరిగే భారత్ బచావో సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో చారువాక, భూక్యా బిక్కులాల్, గణితి కోటేశ్వరరావు, శ్రీనివాస్, షాజహాన్, ఎలిమి చెట్టి వీరన్న, కాంపాటి పృథ్వి, విశ్రాంత ఉద్యోగులు జ్ఞాన సుందరం, దనసరి రామ్మూర్తి పాల్గొన్నారు.

## సాయిబాబా మందిరంలో ఎమ్మెల్యే పూజలు



ఇల్లెందు, ప్రభాతవార్త : గురుపూర్ణిమ పర్వదినాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ పట్టణంలోని జగదాంబ సెంటర్ వద్ద గల శ్రీ సాయిబాబా మందిరంలో సోమవారం పూజలు నిర్వహించారు. అభిషేకాలు, అర్చనలు నిర్వహజంచారు. మందిరానికి వచ్చిన భక్తులకు ఎమ్మెల్యే గురుపూర్ణిమ శుభాకాంక్షలు తెలిపారు. గురుపూర్ణిమ అనేది ఆధ్యాత్మిక, విద్యా గురువులు అందరికీ గౌరవం ఇవ్వడానికి అంకితం చేయబడిన పండుగ అన్నారు. తమజీవితాలకుమార్గనిర్ధేశం చేసి ముక్తివైపుకు నడిపించినందుకు ప్రతిఫలంగా ఇలా గౌరవిస్తారని అందులో భాగంగానే తనను నమ్ముకున్న భక్తులకు జీవిత మార్గ నిర్ధేశాన్ని చేసి వారిని ముక్తి మార్గవైపు నడిపించి నందుకు ప్రతిఫలంగా శ్రీ షిరిడి సాయి నాథున్ని గురుపౌర్ణమిరోజు ప్రత్యేక పూజలు చేస్తారని వివరించారు. కార్యక్రమంలో గుడి కమిటీ సభ్యులు మల్లికార్జునరావు, సురేష్‌సాహూ, దేరంగుల పోశం, 16వ వార్డు కౌన్సిలర్ రజిత, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మనోహర్ తివారి, గిన్నారపు రాజేష్, పాలడుగు రాజశేఖర్, నెమలి నిఖిల్ పాల్గొన్నారు.

## జేకే-5 ఉపరితలగనిలో పర్యటించిన డైరెక్టర్లు





ఇల్లెందు, ప్రభాతవార్త : సింగరేణి డైరెక్టర్ (ప్రాజెక్టు అండ్ ప్లానింగ్) జి.వెంకటేశ్వరరెడ్డి సోమవారం ఇల్లెందు ఏరియాలోని జేకే-5 ఉపరితలగనిలో పర్యటించారు. ఈ సందర్భంగా ఓసీ పని స్థలాలను సందర్శించి అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. రోజు వారి బొగ్గు ఉత్పత్తి తీసుకోవాల్సిన చర్యలు, రవాణా, ఓబీ బ్లాస్టింగ్, ఓబీ లోడింగ్ పనులను జీఎం జాన్ ఆనంద్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జీఎం కార్యాలయంలో డైరెక్టర్ పీపీ జి.వెంకటేశ్వరరెడ్డి, డైరెక్టర్ ఓపీ ఎన్‌వికె శ్రీనివాస్ అధికారులుతో మాట్లాడారు. బొగ్గు ఉత్పత్తి, రవాణా రోజువారి లక్ష్యాలను అధిగమించాలని, వర్షాకాలంలో బొగ్గు ఉత్పత్తి, రవాణాకు ఎటువంటి ఆటంకం కలగకుండా ముందస్తు జాగ్రతలు తీసుకోవాలని, ఉద్యోగులకు రక్షణ పరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రక్షణతో కూడిన ఉత్పత్తి తీయాలని, సంస్థ నిర్దేశించిన వార్షిక లక్ష్యాలను అధిగమించాలని కోరారు. కార్యక్రమంలో ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్, పీవో బొల్లం వెంకటేశ్వర్లు, ఎస్వోటూజీఎం మల్లారపు మల్లయ్య, ఏరియా సర్వే అధికారి బాలాజీనాయుడు, మేనేజర్ పూర్ణచందర్, రక్షణాధికారి శివప్రసాద్, సర్వే అధికారి నాగేశ్వరరావు, ఎస్టేట్ అధికారులు మహేశ్వర్, శివకుమార్, డిప్యూటీ మేనేజర్ వెంకటేశ్వర్లు, సెక్యూరిటీ అధికారి అంజిరెడ్డి పాల్గొన్నారు.

## ఇల్లెందు ఏరియా ఎస్టీ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కిశోర్



ఇల్లెందు, ప్రభాతవార్త : సింగరేణి ఇల్లెందు ఏరియా జీఎం కార్యాలయంలో పర్సనల్ విభాగంలో పనిచేస్తున్న అజ్మీర కిశోర్‌ను సింగరేణి కాలరీస్ ఇల్లెందు ఏరియా ఎస్టీ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎస్టీ లైజనింగ్ ఆఫీసర్, ఎస్టీ అసోసియేషన్ ఏరియా అధ్యక్షులు, కమిటీ సభ్యులు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కిశోర్ మాట్లాడుతూ ఎస్టీ అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకంతో ఈ పదవి అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తామని తెలిపారు. నూతనంగా ఎస్టీ అసోసియేషన్ ఏరియా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమితులైన అజ్మీర కిశోర్‌ను ఎస్టీ లైనింగ్ ఆఫీసర్ ఉండం బ్రహ్మం, చీఫ్ అడ్వైజర్ నాగేశ్వరరావు, గౌరవ అధ్యక్షుడు జె.వెంకటేశ్వర్లు, ఏరియా అధ్యక్షులు వి.కిషన్, కార్యదర్శి లావుడ్యా ఈర్య, కమిటీ సభ్యులు, ఉద్యోగులు అభినందించారు.

## జనగర్జన సభకు అన్నీ అడ్డంకులే..

**- ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాన్ని లేకుండా చేశారు- సభ విజయానికి కృషి చేసిన వారందరికీ కృతజ్ఞతలు:జెడ్పీ ఛైర్మన్ కోరం కనకయ్య**



ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త : కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ జనగర్జన సభకు ప్రభుత్వం అడుగడుగున అడ్డంకులు కల్పించారని ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ ఛైర్మన్ కోరం కనకయ్య ఆరోపించారు. ఇల్లెందు జేకే కాలనీలోని తన క్యాంపు కార్యాలయంలో సోమవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జనగర్జన సభ విజయవంతానికి సర్పంచులు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, ఉపసర్పంచులు, పొంగిలేటి శ్రీనివాసరెడ్డి అభిమానులు, నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై సభ విజయవంతానికి కృషి చేశారని కోరం అన్నారు. ఏ ప్రభుత్వం కూడా ఒక సభ నిర్వహించేందుకు ఇంత నిర్బంధం ఎక్కడా పెట్టలేదని, ఖమ్మం సభకు వెళ్లకుండా నివారించేందుకు అడుగడుగున చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి పోలీసులు, ఆర్‌టీఏ అధికారులు వాహన తనిఖీలు చేశారని తెలిపారు. ప్రతిపక్షం లేకుండా చేసిన కేసీఆర్ ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీ నిర్వహించే సభను విచ్ఛిన్నం చేసేందుకు కుట్ర పన్నిందని ఆరోపించారు. అయినా సభ విజయవంతం చేయడానికి ఎన్ని అడ్డంకులు ఎదురైనా వాటిని ఎదురించి సభకు లక్షల సంఖ్యలో హాజరయ్యారని కోరం కనకయ్య స్పష్టం చేశారు. ఏ ప్రభుత్వం కూడా ఇంత నియంతృత్వం చేయలేదని, వరంగల్‌లో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న సభకు ప్రధాని నరేంద్ర మోదీ వస్తున్నారు. ఆ సభకు కూడా ఎవరినీ వెళ్లనీయకుండా నియంత్రించ గలరా అని ప్రశ్నించారు. రెండు పార్టీలు ఒక్కటేనని, అక్కడ అలా చేయలేరని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ, సోనియా గాంధీ, స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ కూడా కాంగ్రెస్ అని అలాంటి కాంగ్రెస్ సభను ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు. ప్రభుత్వ అధికారులు, యంత్రాంగం కూడా తమ విధానాలు మార్చుకోవాలని సూచించారు. ప్రభుత్వం చెప్పితే చేశారా, ఇక్కడి అధికారులు స్వయం నిర్ణయంతో సభని విచ్ఛిన్నం చేసేందుకు కుట్ర పన్నారా ఆలోచించాలని ప్రజల్ని కోరం కోరారు. విలేకరుల సమావేశంలో పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కార్మికుల బకాయి ఏరియర్స్ చెల్లించండి



ఇల్లెందు, ప్రభాతవార్త : ఇల్లెందు మున్సిపాలిటీలో పనిచేసే కార్మికుల వేతనాల బకాయి ఏరియర్స్ చెల్లించాలని కోరుతూ తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టీయూ) ఆధ్వర్యంలో సోమవారం ప్రతినిధి బృందం మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావుకు వినతి పత్రం అందజేశారు. అనంతరం జిల్లా కార్యదర్శి షేక్ యాకూబ్ షావలి మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు 2 నెలలుగా వేతనాలు లేక ఇబ్బందిపడుతున్నారని తెలిపారు. పీఆర్సీ బకాయిలు కార్మికులకు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ ఛైర్మన్‌ను కోరారు. గత ఏడు నెలలుగా కార్మికులకు పీఎఫ్ ఈఎస్ఐ జమ కావడం లేదని సమస్యల పరిష్కారానికి వెంటనే పూనుకొని సమస్యలను పరిష్కరించాలని కోరారు. లేని ఎడల దశలవారి ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయిని కృష్ణ, వేముల గురునాథం, రాము, కలీం, దాసు, కలాం తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచే పీవైఎల్ రాష్ట్ర 8వ మహాసభలు




ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త : ఇల్లెందు పట్టణంలో ఈనెల 4,5 తేదీల్లో ప్రగతిశీల యువజన సంఘం (పీవైఎల్) రాష్ట్ర 8వ మహాసభలు ఇల్లెందు పట్టణంలో నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు దేశెట్టి సాయిరెడ్డి తెలిపారు. వేలాది మంది యువతీ, యువకులతో అరుణోదయ కళాకారులచే భారీ ప్రదర్శనను ఇల్లెందు మార్కెట్ యార్డు నుంచి ప్రభుత్వ ఆస్పత్రి వరకు ఉంటుందని తెలిపారు. బహిరంగ సభలో న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు, అరుణోదయ నాగన్న, రాష్ట్ర అధ్యక్షులు బండారి ఐలయ్య, అందె మంగ, తుపాకుల నాగేశ్వరరావు, పి.మహేష్, ఇందూరి సాగర్, కునుకుంట్ల సైదులు, కోల లక్ష్మినారాయణ, పరిషిక రవి, చింత నరసింహారావులు ప్రసంగిస్తారని తెలిపారు. మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ఇందూరు సాగర్, కోలా లక్ష్మినారాయణ, చింత నర్సింహారావు, రాజు, రవి, శంకర్‌లు పాల్గొన్నారు.

# పోడు సాగుదారులకు పట్టాలు పంపిణీ

*అశ్వారావుపేట అర్బన్/రూరల్ జూలై 3 ప్రభాతవార్త:*

పోడు పట్టాల కోసం ఏళ్ళుగా పోరాటాలు సాగించిన గిరిజనుల కల నెరవేరినట్లయింది. ఎప్పుడెప్పుడు పట్టాలు అందుకుందామా అని ఎదురు చూస్తున్న గిరిజనులు నూతన హక్కు పట్టాలు చేతికి రావడంతో పట్టరాని సంతోషం





వ్యక్తం చేశారు. ఏజెన్సీలో ఆదివాసీలకు భూమిపై హక్కులు కల్పిస్తామని హామీ ఇచ్చిన నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ఇటీవల పోడు పట్టాల పంపిణీకి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు మండలంలోని ఊట్లపల్లిలో 233, కేశప్పగూడెంలో 157, వేదాంతపురంలో 82 పట్టాలను పోడు సాగుదారులకు పంపిణీ చేశారు. ప్రతీ ఒక్కరూ ఎంతో ఆనందంగా తమ తమ పాస్‌పుస్తకాలను తీసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మెచ్చా మహిళల సమక్షంలో ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కెసిఆర్ ఇచ్చిన మాట నిలబెట్టుకొని పాస్ పుస్తకాలు ఇవ్వడమే కాకుండా రైతు బంధు కూడా ఇస్తున్నారని, పోడు భూమి విషయంలో పెట్టిన కేసులు కూడా ఎత్తివేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి,




జెడ్పీటిసి చిన్నంశెట్టి వరలక్ష్మి, తహశీల్దార్ విల్సన్, ఎంపిడిఓ శ్రీనివాసరావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బండి పుల్లారావు, యుఎస్ ప్రకాషరావు, సత్యవరపు సంపూర్ణ, సర్పంచ్‌లు సోమిని శివశంకర్‌ప్రసాద్, సాధు జ్యోత్స్నబాయి, ఎంపిటిసిలు, నాయకులు పాల్గొన్నారు.

## తహశీల్దార్‌కు దళిత హక్కుల పోరాట సమితి వినతి



*దమ్మపేట, జూలై 3 ప్రభాతవార్త:*

దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ స్వామికి పలు సమస్యలపై సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ నక్క నాగమణి, సంకుపాక ధర్మ, తంగెళ్ళమూడి శివకృష్ణలు మాట్లాడుతూ ప్రభుత్వం దళితులకు 3ఎకరాల సాగు భూమి ఇస్తాననిఇ, దళిత బంధు ఇస్తానని వాగ్దానాలు చేసి అమలు చేయట్లేదన్నారు. వాటిని అమలు చేసేంతవరకూ దళితుల పక్షాన సిపిఐ పార్టీ పోరాటాలు చేస్తుందని అన్నారు. ఈ కార్య్కమంలో వెంకటేష్, తుపాకుల శాంతి, గాజుబోయిన కృష్ణవేణి, వీరలక్ష్మి, శ్రీను, నాగేశ్వరావు, తోట శ్రీను, మురళి పాల్గొన్నారు.

## విద్యార్థులకు సికిల్ సెల్ ఏనీమియా పరీక్షలు

*దమ్మపేట, జూలై 3 ప్రభాతవార్త:*



మండల పరిధిలోని అంకంపాలెం గిరిజన గురుకుల బాలిక పాఠశాలలోని విద్యార్థినిలకు సికిల్ సెల్ ఎనీమియా పరీక్షలను సోమవారం నిర్వహించారు. పట్వారిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఆధ్వర్యంలో విద్యార్థినిలకు ఈ పరీక్షలు నిర్వహించారు. ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్టుగా జిల్లాలో ఈ పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ స్క్రీనింగ్ పరీక్షలలో పాజిటివ్ వచ్చిన వారిని గుర్తితంచి వారి రక్త నమూనాలను నిర్ధారణ కొరకు తెలంగాణ హబ్ రక్త పరీక్షల కేంద్రానికి వైద్యులు పంపనున్నారు. సికిల్ సెల్ ఎనీమియా వ్యాధిని లేకుండా చేయడమే ప్రభుత్వ ఉద్దేశ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా

*చిట్యాల, జూలై 3 ప్రభాతవార్త*

పార్టీ కార్యకర్తలకు తాను ఎల్లవేళలా అండగా ఉంటానని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలోని పార్టీ ప్రమాద భీమా చెక్కును భాదిత కుటుంబ సభ్యులకు స్వయంగా వెళ్లి అందజేశారు. పట్టణ కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త ఏరుకొండ మహేష్ గతేడాది రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. పార్టీ సాధారణ సభ్యత్వం కలిగి ఉండడంతో మహేష్ తండ్రి లక్ష్మయ్యకు రూ. 2 లక్షల చెక్కును నేడు స్వయంగా భాదితుని ఇంటికి వెళ్లి పంపిణీ చేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి పాల్గొన్నారు.,

## క్రీడా పాఠశాలలో ప్రవేశాలకు మండల స్థాయి ఎంపికలు

*అశ్వారావుపేట టౌన్, జూలై 3 ప్రభాతవార్త:*

హైదరాబాద్ హకీంపేట/కరీంనగర్/ అదిలాబాద్ క్రీడా పాఠశాలలో 4,5 తరగతుల్లో ప్రవేశాల నిమిత్తం జూలై 5న మండల స్థాయి ఎంపికలు నిర్వహించనున్నట్లు ఎంఇఓ కృష్ణయ్య సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక గుడ్‌న్యూస్ పాఠశాలలో మండల స్థాయిలో జరిగే పోటీల్లో ఎంపికైన వారు జిల్లా స్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొనవల్సి ఉంటుందని అన్నారు. ఆ తరువాత రాష్ట్రస్థాయిలో ఎంపిక చేసి ప్రవేశాలు కల్పిస్తారని అన్నారు. కావున అర్హత గల ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు 4,5 తరగతుల్లో ప్రవేశాల నిమిత్తం పాల్గొనాలని కోరారు. వివరాలను పిడి సృజన 8328424160, పిఇటి మల్లేష్ 9550476267 నెంబర్‌లకు సంప్రదించాలని, ప్రాథమిక పాఠశాలల హెచ్‌ఎంలు ఆసక్తిగల విద్యార్థులకు తెలిపి ఎంపికలో పాల్గొనేలా ప్రోత్సహించాలని కోరారు.

## ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

*దమ్మపేట, జూలై 3 ప్రభాతవార్త:*



దమ్మపేట మండల వ్యాప్తంగా గురు పౌర్ణమి వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. మండల పరిధిలోని శ్రీ గాయత్రీ ఆశ్రమంలో ఆశ్రమ నిర్వాహకులు ప్రేమ్ సుస్థిర మూర్తీజి ఆధ్వర్యంలో, మందలపల్లి శ్రీ శిరిడి సాయిబాబ మందిరంలో సోమవారం గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బాబా వారికి ఉదయం నుండి ప్రత్యేక పూజా కార్యక్రమాలు, హారతులు, అభిషేకాలు నిర్వహించారు. పలువురు భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం పిఆర్‌టియుతోనే సాధ్యం

*చిట్యాల రూరల్, జూలై 3 ప్రభాతవార్త*

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం పిఆర్‌టియుతోనే సాధ్యమని ఆ సంఘం మండల అధ్యక్షుడు కోమటిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర పిఆర్‌టియు 2023-24 సంవత్సరానికి గాను సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మండలంలోని గుండ్రాంపల్లి, చిన్నకాపర్తి గ్రామాల్లోని ఉన్నత పాఠశాలలు, పిట్టంపల్లిలోని ప్రాథమికోన్నత, సుంకెనపల్లి, ఏపూరు, పేరేపల్లి, బొంగోనిచెర్వు, చిన్నకాపర్తి గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులతో సభ్యత్వాలను నమోదు చేయించారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న ఏకైక సంఘం పిఆర్‌టియు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎల్ఎన్ నోడల్ అధికారి, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు చెన్నూరు నర్సింగరావు, ఆ సంఘం మండల ప్రధాన కార్యదర్శి గోలి స్లీవమ్మ, నరేందర్‌రెడ్డి, దయాకర్, కృష్ణ, కిరణ్, శ్యాంసుందర్‌రెడ్డి, ధర్మేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా గురు పూజోత్సవం



*దమ్మపేట ఏజెన్సీ, జూలై 3, ప్రభాతవార్త:*

దమ్మపేట మండలం, వడ్లగూడెం గ్రామంలో వేంచేసి యున్న శ్రీ సాయిబాబా ఆలయంలో సోమవారం గురు పౌర్ణమి వేడుకలు రంగనాథ స్వామి ట్రస్టు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు బాబాకు వేకువ జామున అభిషేకాలు, అర్చనలు, అష్టోత్తర నామాల ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ సాయిబాబావారు ప్రత్యేక అలకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం రంగనాథ ఆశ్రమం వద్ద భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో బాబా వారిని దర్శించుకొని అన్న ప్రసాదాలను స్వీకరించారు.

## శ్రీ సాయిబాబావారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే తాటి



*దమ్మపేట ఏజెన్సీ, జూలై 3, ప్రభాతవార్త:*

గురు పౌర్ణమి సందర్భంగా దమ్మపేట మండలం, మందలపల్లి గ్రామంలో వేంచేసి యున్న శ్రీ సాయిబాబావారిని అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సోమవారం దర్శించుకొని ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మేకల సతీష్, కోలా వెంకటేశ్వరరావు, దుర్గారావు, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో పట్టాల పంపిణి




*అన్నపురెడ్డిపల్లి, జూలై 03, ప్రభాతవార్త*

గిరిజన పోడు రైతులకు ప్రభుత్వం మంజూరు చేసిన పట్టాదారు పుస్తకాలను సోమవార ం శాసన సభ్యులు మెచ్చా నాగేశ్వరరావు మండలం లో పంపిణీ చేశారు. పెద్దిరెడ్డిగూడెం, గుంపెన,రాజాపురం, భీమునిగూడెం, అబ్బుగూడెం గ్రామాలలో క్షేత్రస్థాయిలో పర్యటించి స్వయంగా పోడు రైతులకుపట్టాదారు పాసుపుస్తకాలను అందజేశారు. అనంతరం ఆరు కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. పోడు గిరిజన రైతుల చిరకాలకలను కేసిఆర్ నెరవేర్చారని, సాహసోపేత నిర్ణయాలతో సంక్షేమ పథకాలను అమలు చేస్తూ దేశానికే ఆదర్శంగా నిలిచారని అన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలను దృష్టిలో ఉంచుకుని మూడవసారి ముఖ్యమంత్రిగా అవకాశమివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి లలిత, జడ్పీటిసి లాలమ్మ, వైస్ ఎంపిపి మామిళ్ళపల్లి రామారావు, బిఆర్‌యస్ మండల అధ్యక్షులు బోయినపల్లి సుధాకరరావు, తహశీల్దార్ భద్రకాళి, ఎంపిడిఓ అన్నపూర్ణ, ఏఓ అనూష, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ఉపసర్పంచ్‌లు, బిఆర్‌యస్ నాయకులు, మెచ్చా అభిమానులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పోడు సమస్యను తీర్చిన కెసిఆర్: రాములునాయక్

## -గిరిజనుల సంక్షేమమే లక్ష్యం

*కారేపల్లి, ప్రబాతవార్త, జూలై 3*

ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న పోడు భూముల సమస్యను ముఖ్యమంత్రి కెసిఆర్ పరిష్కరించారని వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములునాయక్ అన్నారు. కారేపల్లిలోగల వైఎస్ఎన్ గార్డెన్‌లో సోమవారం పోడు సాగుదారులకు ప్రభుత్వం మంజూరి చేసిన పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేసారు. మండల పరిధిలోని పలు పంచాయతీలకు సంబందించి 2101 మంది లబ్ధిదారులకు పాసు పుస్తకాలను అందజేసారు. సింగరేణి ఎంపిడివో చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంఎల్ఏ మాట్లాడుతూ గత 9 సంవత్సరాలుగా ప్రబుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ అన్ని వర్గాలను తెలంగాణ ప్రజలను కంటికి రెప్పలా కాపాడుతున్న సిఎం కెసిఆర్ అన్నారు. రైతులకు రైతుబందు, రైతు బీమా వంటి పథకాలను అమలుచేస్తూ దేశంలోనే మార్గదర్శకంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. సమాజంలో ఇప్పటికీ వివక్షతకు గురౌతున్న దళిత బిడ్డల అబ్యున్నతి కోసం దళితబందు పథకాన్ని తీసుకవచ్చి వారి కుటుంబాలలో వెలుగు నింపారన్నారు. ఖమ్మంలో జరిగిన సబలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ మాట్లాటడం హాస్యాస్పదంగా ఉందన్నారు



కాంగ్రెస్‌పాలిత రాష్ట్రాలలో అమలు కాని పథకాలు తెలంగాణలో అమలు చేస్తామని ప్రకటించడం తెలంగాణ ప్రజలు నమ్మె స్తితిలో లేరన్నారు. గత ప్రభుత్వాలు ఎన్నడూ చేయలేని అభివృద్ధి పనులు 9 సంవత్సరాలలో బిఆర్ఎస్ ప్రభుత్వం అమలుచేసిందన్నారు. మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతి ఇంటికి తాగునీటి సమస్యను పరిష్కరించినట్లు చెప్పారు. నూతనంగా పాసుపుస్తకాలు పొందిన పోడు సాగుదారులకు ప్రబుత్వం రైతుబంధు రైతుబీమాతోపాటు పది రకాల ప్రయోజనాలను కల్పిస్తుందన్నారు. కాంగ్రెస్ పాలనలో పోడు సమస్యను పరిష్కరించి ఉంటే ఈనాడు ఈ సమస్య వచ్చేది కాదన్నారు. ఎన్నికల సమయం వచ్చినపుడు మాత్రమే ఇష్టం వచ్చిన రీతిలో మాట్లాడుతారని ఎద్దేవా చేసారు. ఎంపిపి మాలోతు శకుంతల మాట్లాడుతూ గిరిజనుల పోడు సమస్యలను ప్రభుత్వం పరిష్కరించటం ఎన్నో కుటుంబాలకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. పోడు సాగుదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అటవీ అధికారులు బోరు ఏర్పాటుతోపాటు ఇతర



సమస్యలకు సానుకూలంగా ఉండాలన్నారు. ఎంపిడివో చంద్రశేఖర్ మాట్లాడుతూ నూతనంగా బదిలీ అయి సింగరేణి మండలాని కి వచ్చిన సమయంలో పోడు భూముల సర్వే,గ్రామసభలు నిర్వహించామన్నారు వీటికి సంబందించి వైరా ఎంఎల్ఏ లావుడ్యా రాములునాయక్ సహకారంతో లబ్ధిదారులు సహకరించడంతో ఎలాంటి వివాదాలకు తావులేకుండా గ్రామసభలు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంటు కలెక్టర్ స్నేహలత మొగలి, ఎంఆర్ఓ శ్రీనివాసరావు, జడ్పిటిసి జగన్, ముత్యాల సత్యనారాయణ, అడ్డగోడ అయిలయ్య, దుగ్గినేని శ్రీనివాసరావు, బానోతు పద్మావతి, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పి ఉమాశంకర్, చీమలపాడు సర్పంచ్ మాలోతు కిషోర్, సర్పంచ్‌ల సంఘ అధ్యక్షులు బూక్యా రంగారావు, ఎంపిటిసల సంఘం అధ్యక్షులు డి పాండ్యానాయక్, డి మంగీలాల్, ఎంపిటిసి పార్వతి, మొగిలి ఆదినారాయణ, సక్రునాయక్‌ఛ రంగారావు, అజ్మీర నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.




## సాయిబాబా ఆలయంలో మదన్‌లాల్ పూజలు



*వైరా,జులై03,ప్రభాతవార్త:*

వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ సోమవారం వైరా మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు సాయిబాబా మందిరంలో, 10వ వార్డు గండగలపాడు గ్రామ సమీపంలో ఉన్న సాయిబాబా మందిరంలో గురుపౌర్ణమి సందర్భంగా వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఆలయ కమిటీ నిర్వాహకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు, అర్చకులు సంప్రదాయబద్ధంగా మదన్‌లాల్‌కు స్వాగతం పలికారు. అనంతరం భక్తులతో కలిసి మదన్‌లాల్ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 5వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత ప్రసాద్, కొత్తా వెంకటేశ్వరరావు, మాదినేని దుర్గాప్రసాద్, హనుమకొండ రమేష్, శెట్టిపల్లి శ్రీనివాసరావు, దొంతెబోయిన చింతయ్య, మేడా శ్రీనివాస్‌రావు, అయినాల కనకరత్నం, నల్లబోలు వెంకటరెడ్డి, దొంతెబోయిన గోపి, గుజ్జర్లపూడి దేవరాజు, ఓర్సు నర్సింహారావు, యంగ్రాతి గోపాలరావు, వీరభద్రం, రంగా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి



*కారేపల్లి, ప్రబాతవార్త, జూలై 3*

ఏజెన్సీ ప్రాంతాలలో గిరిజనుల సంక్షేమం కోసం అమలుచేస్తున్న ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అసిసె ంటు కలెక్టర్ స్నేహలత మొగిలి అన్నారు. సోమవారం పోడు సాగుదారులకు పట్టాదా రు పాసుపుస_్తకాలు అందజేసిన అనంతరం గిరివికాస్ పథకం ద్వారా రైతు లకు ఐటిడిఎ ద్వారా పలు సదుపాయాలు సమకూరుస్తుందని తెలిపారు, పోడు సాగుదారులకు సంబందించి పట్టాదారు పుస్తకాలు పంపిణీ చేయడంలో సహకరిస్తున్న ఎంపిడివో,పంచాయతీ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు నిబంధనలకు అనుగుణంగా అందజేస్తామన్నారు.

## మేదర వృత్తిదారులకు బిసి బంధు వర్తింపచేయాలి



*కారేపల్లి, ప్రబాతవార్త, జూలై 3*

కొన్ని సంవత్సరాలుగా కులవృత్తిని నమ్ముకుని జీవిస్తున్న తమకు ప్రభుత్వం అవకాశం కల్పించినా అదికారులు పట్టించుకోవడం లేదని నిరసన తెలుపుతూ సోమవారం ఎంపిడివో కార్యాలయం ముందు మేదరి కులవృత్తిదారులు నిరసన తెలిపారు. ఇండ్ల వద్ద తాము చేసుకుంటున్న పనులకు సంబందించి వెదురు ద్వారా బుట్టలు, చాటలు, తట్టలు అల్లుతూ మా పని చూడండి మాకు ఆర్దిక సహాయం అందజేయండి అని నిరసన తెలిపారు. మేదర సంఘం నాయకులు బిఆర్ఎస్‌పార్టీ బిసి సంఘం అధ్యక్షులు పిల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కారేపల్లిలో బిసి బందు కోసం 30 కుటుంబాల వారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నారన్నారు అయితే మండల అధికారులు ఆ వ్యక్తులు కులవృత్తులు చేయటం లేదని తెలపటం విచారకరమన్నారు కొన్ని సంవత్సరాలుగా వృత్తినే జీవనాధారం చేసుకున్న ఉన్న కుటుంబాలకు న్యాయం చేయాలని కోరారు. మండలంలో వందకుపైగా మేదరి కుటుంబాలు ఉన్నట్లు చెప్పారు.

## ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

*కారేపల్లి, ప్రబాతవార్త, జూలై 3*



కారేపల్లిలోని సాయిబాబా దేవాలయంలో సోమవారం గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు బీకా య్తతండాలోని షిర్డిసాయి బాబా ఆలయంలో గణితి నారాయణ దంపతులు స్వామి వారికి కాకడ హారతి, మహాభిషేకాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్నం మహా అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు అదేవిధంగా కారేపల్లిలో గల సాయిబాబా ఆలయంలో ఆలయపూజారి సాయి శర్మ ఆధ్వర యంలో పంచామృతాభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు భారీ సంఖ్యలో మహిళలు హాజరై తీర్ధప్రసాదాలు స్వీకరించారు.

## ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు



*నకిరేకల్, జూలై 03 ప్రభాతవార్త :*

నకిరేకల్ పట్టణంలోని శ్రీ షిర్డి సాయి మందిరంలో గురుపౌర్ణమి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నకిరేకల్ పట్టణంలోని భక్తులు బారీ సంఖ్యలో సాయినాథున్ని దర్శించుకుని అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. వందల సంఖ్యలో మహిళలు సాయి సత్యనారాయణ స్వామి వ్రతాలు చేశారు. మద్యాహ్న హారతి, తీర్థ ప్రసాద వితరణ, సాయం సంధ్య హారతి, విష్ణు సహస్త్ర నామ స్తోత్ర పారాయణం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ వేడుకలలో స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశంలు వేరువేరుగా సాయినాథుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకలలో ఆలయ కమిటి సభ్యులు, ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



## బిటెక్ విద్యార్థికి ఆర్థిక సహాయం



*వైరా,జులై03,ప్రభాతవార్త:*

వైరా గ్రేట్ విజన్ లయన్స్‌క్లబ్ అధ్యక్షులు వుండ్రు వరలక్ష్మి ఆధ్వర్యంలో క్లబ్ సభ్యులు లయన్ యనమద్ది శ్రీను, స్వాతిలను పెళ్లిరోజు సందర్భంగా బిటెక్ చదవుతున్న విద్యార్థి మందడపు ప్రవల్లికకి లయన్స్ విద్యాట్రస్ట్ ద్వారా రూ.5వేలు ఆర్ధిక సహాయం అందించారు. ఈ సందర్భంగా పిడిజి లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ పెళ్లిరోజు సందర్భంగా రూ.5వేలు అందించిన శ్రీను, స్వాతి దంపతులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిఎంటి కోఆర్డినేటర్ వుండ్రు శ్యామ్‌బాబు, ఆర్‌సి లగడపాటి ప్రభాకర్‌రావు, గంగవరపు కిషన్‌రాయ్, మరికంటి రాంగోపాల్, కె.గోపి పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి చేయూత



*కారేపల్లి, ప్రబాతవార్త, జూలై 3*

చీమలపాడు గ్యాస్ పేలుడు ఘటనలో మృతి చెందిన బానోతు లక్ష్మణ్ కుమార్తె రాజేశ్వరీకి సోమవారం రాష్ట్ర ఇన్‌కంటాక్స్ కమీషనర్ లావుడా ్య జీవన్‌లాల్ లక్షా యాభైవేల విలువ గల లాప్‌టాప్‌ను అందజేసారు. పేదకుటుంబానికి చెందిన రాజేశ్వరీ తన తండ్రి అకాలమరణం చెందినా ఎంతో గుండెనిబ్బరంతో బాగా చదివి ఉన్నత స్తితికి ఎదగాలని ఆకాంక్షించారు ఘటన జరిగిన సందర్బంలో ఆ కుటుంబానికి అండగా ఉంటామని జీవన్ లాల్ ఇచ్చిన హామీ మేరకు ఈ లాప్‌టాప్‌ను అందించినట్లు చెప్పారు.

## ఖబరస్థాన్‌కు అనుమతులివ్వండి

**సత్తుపల్లి, జూలై 3, ప్రభాతవార్త:**



సత్తుపల్లి మున్సిపల్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్‌కు చెందిన ముస్లీం కమిటీ సభ్యులు కల్లూరు ఆర్డీఓ సూర్యనారాయణను సోమవారం కలిసి జాన్ పహడ్ దర్గా, ఖబరస్థాన్‌కు అనుమతులివ్వాలని తదితర సమస్యలపై వినతిపతం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 90 ఏళ్లగా సమీపంలోని అటవీ ప్రాంతంలో మాకు సంబంధించి జాన్‌పహడ్ దర్గాలో జెండాల పండుగను, మృతులకు దహన సంస్కారాలు నిర్వహించుకుంటున్నామని అన్నారు. అయితే గతేడాది కొత్తగా ఈ ప్రాంతంలో అటవీశాఖకు చెందిన అర్బన్ పార్కుని నిర్మించగా, తమ కార్యకలాపాలను పలుమార్లు అడ్డుకున్నారని తెలిపారు. తమ కమిటీ సభ్యులపై పోలీసు స్టేషన్‌లో కేసులు నమోదు కూడా చేశారని ఆర్డీఓకు వివరించడం జరిగింది. ఈ క్రమంలో తమకు సదరు స్థలంలో కార్యకలాపాలను నిర్వహించుకునేందుకు అనుమతి కల్పించాలని ఆర్డీఓ సూర్యనారాయణను కోరారు.

## బాబా ఆలయంలో గురుపౌర్ణమి వేడుకలు



**సత్తుపల్లి, జూలై 3, ప్రభాతవార్త:**

పట్టణంలోని జేవీఆర్‌పార్కుకు వేంచేసి ఉన్న శ్రీ షిర్డీ సాయిబాబా దేవాలయంలో గురు పౌర్ణమి వేడుకలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వహించారు. బాబా ఆలయంలో ఉదయం కాగడ హారతి, పంచామృత పాలాభిషేకం , అలంకరణ, అష్టోత్తరనామాలు, అకంఢ దీపారాధనలు ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం 108 దీపాల అలంకరణ, మధ్యాహ్న హారతి, సాయంత్రం సంధ్యాహారతి, రాత్రి పల్లకి ఉత్సవాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. చుట్టు పక్కల గ్రామాలు కాకర్లపల్లి, రేజర్ల, కిష్టారం, బేతుపల్లి, తాళ్లమడ, నారాయణపురం గ్రామాలన ఉంచి పెద్ద ఎత్తున భక్తులు బోబాను దర్శించుకొని తీర్ధ ప్రసాదాలను స్వీకరించారు. ఆలయ కమిటీ మహా అన్నదానం ఏర్పాటు చేయగా, అధిక సంఖ్యలో భక్తులు ప్రసాదాలను స్వీకరించారు. ఎవరికీ ఎలాంటి అసౌకర్యం కలగకుండా కమిటీ ఏర్పాట్లు చేయడం జరిగింది. కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, డా. రాఘమయిలు బాబాను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. వారికి దేవాలయ కమిటీ సాధరంగా స్వాగతం పలికింది.

## నవధాన్యాల కేసీఆర్ చిత్రపటం



**సత్తుపల్లి, జూలై 3, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని కొత్తూరు రైతు వేధిక వద్ద రైతు దినోత్సవం సందర్భంగా సత్తుపల్లి పట్టణానికి చెందిన చిత్ర కారుడు జి. బాలకృష్ణ ఆయన కుమార్తె సాయిశ్రీ, నర్రా సౌమ్య, తోట సౌజన్యలు నవధాన్యాలతో సీఎం కేసీఆర్ చిత్ర పటాన్ని నవ ధాన్యాలతో తయారు చేసినటువంటి చిత్ర పటాన్ని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ ఆధ్వర్యంలో హైదరాబాదులో సోమవారం కలుసుకొని సీఎం కేసీఆర్‌కు అందజేయడం జరిగింది. రైతు దినోత్సవం సందర్భంగా రైతు వేధిక వద్ద ఏర్పాటు చేసినటువంటి సీఎం కేసీఆర్ చిత్ర పటంతో పాటు పుర పాలక మంత్రి కేటీఆర్, ఎంపీ బండి పార్ధసారధిరెడ్డి, సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య చిత్ర పటాలను వవధాన్యాలు (కందులు, పెసులు, ఉలవలు, నువ్వులు, అలసందలు, బొబ్బర్లు, మినుములు, వరిధాన్యం, సెనగలు) మరియు పెన్సిల్ ఆర్ట్స్‌తో రైతు బాంధవుడు సీఎం కేసీఆర్ చిత్ర పటాన్ని సుందరంగా తీర్చి దిద్దారు. ఇట్టి నవధాన్యాలతో చిత్రీకరించిన చిత్ర పటాలను బాలకృష్ణ, కుమార్తె సాయిశ్రీ చేతుల మీదుగా ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లకు సోమవారం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, పెనుబల్లి జెడ్పిటీసీ చెక్కిలాల మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలకు పోడు భూములు, ఇళ్ల పట్టాలివ్వాలి



**పెనుబల్లి రూరల్, జూలై 3, ప్రభాతవార్త:**

పేదలందరికీ పోడు భూములకు పట్టాలు, ఇళ్ల స్థలాలు కేటాయించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యురాలు మాచర్ల భారతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల సీపీఎం శిక్షణా తరగతులలో భాగంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికలు దగ్గరకు సమీపిస్తున్న నేపథ్యంలో అన్ని పార్టీల ఉచిత హామీలు ఇస్తున్నారని, అధికార పార్టీ పేద ప్రజలకు చేసిందేమీ లేదని, జిల్లాలో 48 వేల పేద కుటుంబాలు గుడిసెలలో జీవిస్తున్నారని, వారికి ఇళ్ల స్థలాలను కేటాయించాలని, పోడు సాగు చేస్తున్న రైతులందరికీ పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ శిక్షణా తరగతుల ప్రారంభానికి ముందు సీపిఎం జిల్లా కమిటీ సభ్యులు చెలమాల విఠల్‌రావు జెండా ఎగురవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈకార్యక్రమంలో మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు, నలమల అరుణ్ ప్రసాద్, సింగిశాల నాగప్రసాద్ మరియు సీపిఎం కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## శ్రీరాజ సాయి మందిరంలో అన్నదానం



**పెనుబల్లి, జులై 03, ప్రభాతవార్త**

గురు పౌర్ణమి సందర్భంగా మండల పరిధిలోని వియం. బంజర్‌లో గల శ్రీరాజ సాయి మందిరంలో సోమవారం ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని రిటైర్డ్ ఎస్పీ టి. జనార్ధన్‌రావు, శారద దంపతులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎస్ఐ ఆర్‌వి వెంకట నారాయణ, చిట్లూరి సత్యనారాయణ, ఆచంటి పుల్లారావు, ఆచంటి శ్రీనివాసరావు, రమేష్, సత్యం, సుంకర సత్యనారాయణ, ఎన్‌విఆర్‌కకె దత్తు, చల్లా ప్రతిభారెడ్డి, నంబూరి శ్రీనివాసరావు, వేమిరెడ్డి వెంకటరెడ్డి, డాక్టర్ వెంకట్, జెన్నారెడ్డి విజయ నరసింహారెడ్డి, ఉమా సుబ్రహ్మణ్యం, ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఉచిత విత్తనాలు అందించాలి



**తల్లాడ, జులై 03, ప్రభాతవార్త**

రాష్ట్రంలో నెలకొన్న తీవ్ర వర్షాభావ పరిస్థితులలో రైతులకు ఉచిత విత్తనాలు అందించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు నున్నా నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబులు డిమాండ్ చేశారు. సోమవారం మాదినేని రమేష్ అధ్యక్షతన జరిగిన ఆ సంఘం సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో కరువు చాయలు ఏర్పడ్డాయని స్వయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన నేపథ్యంలో రైతులకు జరిగిన నష్టానికి సహాయ చర్యలు భాగంగా ఉచిత విత్తనాలు అందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు ఋణమాఫి లక్ష రూపాయలు వెంటనే చేయాలన్నారు. రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారం కోసం రైతులను సమీకరించి ఉద్యమ కార్యాచరణ జిల్లా కమిటీ సమావేశంలో నిర్ణయం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాతా భాస్కరరావు, బండి రమేష్, వాసిరెడ్డి ప్రసాద్, సహాయ కార్యదర్శులు చింతనిప్పు చలపతిరావు, దుగ్గి కృష్ణ, గొడవర్తి నాగేశ్వరరావు, బిక్కసాని గంగాధర్, శీలం ఫకీరమ్మ, రచ్చా నరసింహారావు, వనమా చిన్న సుదర్శన్‌రెడ్డి, వెంకటరెడ్డి, రాజు, బాణాల శ్రీనివాసరావు, ముదిగొండ అంజయ్య, కొల్లేంటి ఉపేందర్, సన్మతరావు తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు



**కల్లూరు, జులై 03, ప్రభాతవార్త**

కల్లూరు మండల పరిధిలోని పలు గ్రామాలలో సాయిబాబా భక్తులు మండలంలోని పలు గ్రామాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ షిరిడి సాయిరామ ధ్యాన మందిరంలో గురుపౌర్ణమి సందర్భంగా సోమవారం కాకడహారతి, పంచామృతాభిషేకం, అష్టోత్తర పూజలు, చందా



నివేశకం, పుష్పాభిషేకం, మధ్యాహ్న హారతి వంటి ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. అనంతరం పౌర్ణమి విశిష్ఠతను ఆలయ అర్చకులు వివరించారు. గురువులకు కానుకలు, బహుమతులు సమర్పించి వారిని సత్కరించి, ఆశీర్వాదాలు తీసుకున్నారు. దేవునిపై తనకున్న ప్రేమను వ్యక్తపరిచే విధంగా భక్తులు సత్కరించి, ఆశీర్వాదాలు తీసుకున్నారు. దేవునిపై తనకున్న ప్రేమను వ్యక్తపరిచే విధంగా భక్తులు ఉపవాసం ఉండటం గురువును పూజించి తాము మరింత కాలం జీవించేందుకు ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు, ప్రముఖులు, పరిసర గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

## క్రీడా పాఠశాలలకు ఎంపికలు

**కల్లూరు, జులై 03, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర క్రీడా పాఠశాలలకు ఎంపికలు బుధవారం 5వ తేదీన ప్రభుత్వ ఉన్నత పాఠశాల కల్లూరు నందు నిర్వహిస్తున్నట్లు వ్యాయామ ఉపాధ్యాయులు వీరరాఘవయ్య తెలిపారు. 2014 నుండి 2015 మూడో తరగతి పూర్తి చేసి ఉన్న విద్యార్థులు ఐదో తరగతి చదువుతున్న విద్యార్థులు 2013 నుండి 2014 వరకు నాలుగో తరగతి పూర్తి చేసి ఉండాలని ఇట్టి విద్యార్థులకు ముందుగా మండల స్థాయి పోటీలు జుల 5వ తేదీన నిర్వహించబడుతాయని పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థినీ విద్యార్థులు జిల్లా స్థాయికి పంపబడతారని పేర్కొన్నారు. అక్కడ ఎంపికైన విద్యార్థులు రాష్ట్ర స్థాయికి పంపడంతో పాటు వీరికి బ్యాటరీ టెస్ట్ నిర్వహిస్తారని, తొమ్మిది రకాల ఆటలో మిళితమైన అంశములు నిర్వహిస్తారని మండల విద్యాశాఖ, వ్యాయామ విద్యా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మండల విద్యాశాఖ అధికారి దామోదర ప్రసాద్, కన్వీనర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇంఛార్జి హెడ్మాస్టర్ రమేష్‌ల ఆధ్వర్యంలో ఎంపికలు జరుగుతాయని వివరాలకు 9440669401 నంబరును సంప్రదించాలని కోరారు.

## ఐ.ఐ.ఐ.టి.లో విశ్వశాంతి విద్యార్థికి సీటు

**సత్తుపల్లి, జూలై 3, ప్రభాతవార్త:**



సత్తుపల్లి విశ్వశాంతి విద్యాలయంలో ఐదవ తరగరతి నుంచి 10వ తరగతి వరకు చదివి ఇటీవల వెలువడిన ఎస్ఎస్‌సీ ఫలితాలలో 10/10 జీపీ మార్కులు సాధించిన ఎస్‌కె. సాదియాకు సోమవార బాసర ఐఐఐటిలో సీటు సాధించింది.

సత్తుపల్లి మండలం, కాకర్లపల్లి గ్రామానికి చెందిన సాదియా తండ్రి బాషా సైకిల్ మెకానిక్‌గా పనిచేస్తున్నారు. సాధియా బాసర ఐఐఐటిలో సీటు సాధించడం పట్ల పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

# ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను సద్వినియోగం చేసుకోండి: కందాళ





నేలకొండపల్లి, జూలై 3 (ప్రభాతవార్త):

రాష్ట్ర బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి వెల్లడించారు. సోమవారం నేలకొండపల్లి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు వివిద గ్రామాలకు చెందిన 30మంది లబ్దిదారులకు

రూ.8లక్షల 92వేల 5వందలు విలువ గల సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి పంపిణీ చేసారు. అలాగే, మండలంలోని వివిద గ్రామాలలో చర్చ్, మసీదులు, ఇతర కులస్తుల ఆరాధ్య దేవుళ్ళ దేవాలయాల నిర్మాణాల కోసం రూ.14లక్షల 50వేలు విరాళంగా అందచేసారు. అంతేకాక, అనారోగ్యంతో మృతి చెందిన బైరవునిపల్లి గ్రామంకు చెందిన గుండపనేని పరాంకుషరావు భౌతికకాయంను ఆయన సందర్శించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, కార్యదర్శి వెన్నబోయిన శ్రీను, జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, నేలకొండపల్లి ఎంపిపి వజ్జ రమ్య, ఏఎంసి చైర్మన్ నంబూరి శాంత, మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ శాఖమూరి సతీష్, పైనంపల్లి, నేలకొండపల్లి, నాచేపల్లి పిఏసిఎస్‌ల చైర్మన్‌లు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, కోటి సైదారెడ్డి, తన్నీరు సత్యనారాయణ, మండల పరిషత్ కోఆప్షన్ మెంబర్ ఎండి వాజిద్, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు వంగవేటి నాగేశ్వరరావు, కార్యదర్శి గొలుసు రవి, వివిద గ్రామాల సర్పంచ్‌లు గండు సతీష్, భూక్య సుధాకర్, మందడి రాజేష్, రేగూరి శ్రావణ్‌కుమార్, మండల బిఆర్ఎస్ నాయకులు వజ్జ శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, కుండా శ్రీనివాసరావు, నంబూరి సత్యనారాయణ, నల్లాని మల్లిఖార్జున్‌రావు, కొండా కనకప్రసాదు తదితరులు పాల్గొన్నారు.




## జిపి కార్మికులు సమ్మె నోటీసు



నేలకొండపల్లి, జూలై 3 (ప్రభాతవార్త):

గ్రామ పంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వరరావు డిమాండ్ చేసారు. ఈ నెల 6వ తేదీన గ్రామ పంచాయతీ సమస్యల పై చేపట్టనున్న రాష్ట్ర వ్యాప్త సమ్మెను పురస్కరించుకుని మండల సిఐటియు కమిటీ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్మికులు సోమవారం నేలకొండపల్లి ఎంపివో శివకు నోటీసు అందచేసారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు, గ్రామ పంచాయతీ కార్మికులు కందుల బాబు, రహమతుల్లా, నాగరాజు, బొడ్డు ఆంజనేయులు, లక్కం రామారావు, సైదులు, అనిత తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మ కంపెనీ అనుమతులు రద్దు చేయాలి



మునుగోడు, జూలై 03 (ప్రభాతవార్త :

మునుగోడు మండలం కిష్టాపురం గ్రామంలో ఫార్మా కంపెని అనుమతులు రద్దు చేయాలని కోరుతూ చేపట్టిన రిలే నిరాహార దీక్ష సోమవారం 74వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా దీక్షకు ఇప్పర్తి గ్రామానికి చెందిన యువకులు మద్దతు తెలిపి మాట్లాడారు. ప్రజలకు నష్టం కలిగించే ఫార్మా కంపెనిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఫార్మా వ్యతిరేక కమిటి అధ్యక్షులు ఎంపిటిసి భీమనబోయిన సైదులు, కిష్టాపురం గ్రామ కమిటి అధ్యక్షులు నందిపాటి వెంకన్న, ఇప్పర్తి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## దేశంలోనే అతిపెద్ద పార్టీ టిడిపి

నకిరేకల్, జూలై 03 (ప్రభాతవార్త :

దేశంలోనే అతిపెద్ద పార్టి టిడిపి అని టిడిపి నకిరేకల్ నియోజకవర్గ యాతాకుల అంజయ్య అన్నారు. నకిరేకల్‌లో సోమవారం జరిగిన జనరల్ టిడిపి బాడి సమావేశంలో మాట్లాడారు. ఎలాంటి అవినీతి మచ్చలేని టిడిపిని ముందుకు తీసుకుపోవాలని పిలుపునిచ్చారు. అనంతరం మండల కమిటిని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా అంతటి రాములుగౌడ్, ఉపాధ్యాక్షులుగా జెగ్గు బుచ్చాలు, చెట్టిపల్లి నర్సయ్య, ప్రధాన కార్యదర్శిగా నకిరేకంటి సతీష్, కార్యదర్శులుగా నిమ్మల సైదులు, యస్‌కే అక్బర్, కార్యనిర్వాహక కార్యదర్శిగా మోలుగూరి సునిల్‌లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటికి ప్రమాణ స్వీకారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నక్క రాంభనేష్‌ముదిరాజ్, బిసి సెల్ రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి దొమ్మాటి సైదులు, రాష్ట్ర ఎస్సి సెల్ ప్రధాన కార్యదర్శి గద్దపాటి వెంకటేశ్వర్లు, నకిరేకల్ మున్సిపాలిలిటి పట్టణ అధ్యక్ష/లు పసుపులేటి కృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

## పీఆర్‌సిని వెంటనే నియమించి ఐఆర్‌ను ప్రకటించాలి



టేకులపల్లి, ప్రభాతవార్త:

ఉద్యోగ ఉపాధ్యాయుల నూతన పీఆర్సీని ఆలస్యం చేయకుండా వెంటనే కమిషన్ను నియమించి ఐఆర్‌ను ప్రకటించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ హరిలాల్ ప్రభుత్వంను కోరారు. సోమవారం ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాల కోయగూడెంలో జరిగిన ఉపాధ్యాయుల సమావేశంలో మాట్లాడారు. గతంలో తెలంగాణలో మొదటి పీఆర్సీని సకాలంలో ఇవ్వకపోవడం వల్ల ఉపాధ్యాయ,ఉద్యోగులు ఆర్థికంగా లక్షల రూపాయలు నష్టపోయారని, ఈ సారి అలా ఆలస్యం చేయకుండా సకాలంలో పీఆర్సీ నియమించి వెంటనే మధ్యంత భృతిని ప్రకటించి, ఉపాధ్యాయ, ఉదోనయగులకు న్యాయం చేయాలన్నారు. రాష్ట్రంలో గత తొమ్మిది సంవత్స రాలుగా ప్రమోషన్లు, ఐదు సంవత్సరాలుగా బదిలీలు లేక ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే బదిలీలు, పదోన్నతుల షెడ్యుల్‌లను విడుదల చేయాలని సంవత్సర కాలంగా పెండింగ్‌లో ఉన్న బిల్లులన్నింటిని వ్యక్తి గత ఖాతాలలో జమ అయ్యేటట్లు చూడాలని, పెండింగ్‌లో ఉన్న మూడు డీఏలను వెంటనే మంజూరు చేయాలని, ఐటిడీఏల పరిధిలోని కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలలకు రెగ్యులర్ ఉపాధ్యాయ పోస్టులు మంజూరు చేయాలని, ఐటిడీఏ భద్రాచలంకు రెగ్యులర్ డిప్యూటి డైరెక్టర్‌ను నియమించాలని, ఆశ్రమ పాఠశాలలో, హస్టల్‌లో చదువుతున్న విద్యార్థులకు పెంచిన మెను చార్జీలను వెంటనే అమలు చేయాలన్నసమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో టీపీటీఎఫ్ జిల్లా కౌన్సిలర్ ఈ.ముత్తయ్య, మండల కార్యదర్శి ఎం.శారధ, ఉపాధ్యాయులు, ఈ.పీ. రాజు, సిహెచ్. వీరన్న, టి. హరిలాల్, సిహెచ్ జానకీ, భూక్య కస్నానాయక్, బి. బాలాజీ పాల్గొన్నారు.



## మణిపూర్ అల్లర్లను ఖండిస్తున్న దైవ సేవకులు

టేకులపల్లి, ప్రభాతవార్త:

మండలంలోని షాలేం ప్రార్ధన మందిరంలో ప్రసిడెంట్ బల్లెం జాన్ రాజ్ ఆధ్వర్యంలో క్రైస్తవులపై జరుగుతున్న దాడులను ఖండిస్తు, మణిపూర్ అల్లర్ల నిమిత్తం ప్రార్ధన చేయడం జరిగిందని సోమవారం దైవ సేవకులు తెలిపారు. దేశంలో క్రైస్తవులపై జరుగుతున్న అనేక దాడుల సందర్భంగా ప్రభుత్వాలు బాధిత క్రైస్తవులకు తోడ్పాటుగా ఉండాలని , దేశం శాంతి సమాదానంతో ముందుకు సాగాలని కోరారు. కార్యక్రమంలో పాస్టర్ రాజు, బోయజు అబ్రహం, సంధ్యరాణి, మోషే దేవాదాసు, ష్టీవెన్

## పార్టు టైమ్ స్వీపర్‌ల నిరాహారదీక్ష



నేలకొండపల్లి, జూలై 3 (ప్రభాతవార్త):

తమ న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండలం లోని వివిద ప్రభుత్వ పాఠశాలల పార్టు టైమ్ స్వీపర్‌లు నేలకొండపల్లి లోని పిఎస్సార్ సెంటర్ నందు చేపట్టిన నిరసన నిరాహారదీక్ష సోమవారం నాటికి మూడవ రోజుకు చేరింది. ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్న పార్టు టైమ్ స్వీపర్‌లను ఫుల్ టైమ్ స్వీపర్‌లుగా గుర్తించాలని, కనీస వేతనం రూ.27వేలు ఇవ్వాలని, జీవో నెంబర్ 45 ప్రకారం తొలగించిన స్వీపర్‌లను తిరిగి విధులలోకి తీసుకోవాలని, మృతి చెందిన స్వీపర్‌లకు చెందిన కుటుంబంలోని ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని వారు నినాధాలు చేస్తూ డిమాండ్ చేసారు. ఈ నిరసన నిరాహరదీక్షకు వివిద వర్గాల ప్రజలు మద్దతుతో సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల పార్టు టైమ్ స్వీపర్‌ల సంఘం జిల్లా అధ్యక్షుడు షేక్.ఇమాంఖాదర్, నాయకులు కొండా బిక్షం, అంజయ్య, బాల్య, నర్సింహరావు, గోవర్ధన్‌చారీ, బి.రాములు, సుఖ్యా పాల్గొన్నారు.

## ప్రజలు అందరు బౌద్ధమార్గంలోకి రావాలి

### -ప్రముఖ బుద్దిస్టు సిద్దారక్కితబన్తే



నేలకొండపల్లి, జూలై 3 (ప్రభాతవార్త):

ప్రజలు అందరు బౌద్దమార్గంలోకి రావాలని, పంచశీలాలను అవలంభించి బౌద్ధం ఔన్నత్యాన్ని చాటి చెప్పాలని ప్రముఖ బుద్దిస్టు సిద్దారక్కితబన్తే వెల్లడించారు. గురుపౌర్ణమిని పురస్కరించుకుని బుద్దిస్టు సొసైటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో సోమవారం నేలకొండపల్లి గ్రామ సమీపంలోని బౌద్దస్తూపం వద్ద ఆషాడ పౌర్ణమి మహోత్సవం (దమ్మచక్ర పరివర్తన) వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌతమ బుద్దుడి చిత్రపటం ముందు ఆయన ప్రార్ధనలు చేసారు. బౌద్దస్తూపం ప్రాంగణంలో ఆయన మొక్కను నాటారు. ఈ సందర్భంగా బుద్దిస్టు సిద్దారక్కితబనే మాట్లాడుతూ బౌద్ధం గురించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో గ్రీన్‌వే సొసైటీ అధ్యక్షుడు డి.రవికుమార్, బౌద్ద కమిటీ సభ్యులు పగిడికత్తుల ఈదయ్య, పగిడికత్తుల నాగరాజు, ఉపాసకులు గుండెపోగు శ్రీకాంత్, మదాసు వెంకన్న, పగికత్తుల రమేష్, లక్ష్మణ్, సైదులు, క్రాంతి, నూకల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంఇవోకు వినతిపత్రం అందచేసిన ఎస్ఎఫ్ఐ బృందం

నేలకొండపల్లి, జూలై 3 (ప్రభాతవార్త):



విద్యార్దుల నుంచి అధిక ఫీజులు వసూళ్ళు చేస్తున్న ప్రయివేట్ సూళ్ళ యాజమాన్యాల పైన చర్యలు చేపట్టాలని, ప్రభుత్వ గుర్తింపులేని పాఠశాలలను రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పొనుకుల సుధాకర్ డిమాండ్ చేసారు. ఈ మేరకు ప్రయివేట్ పాఠశాలల విద్యార్దులు ఎదుర్కొంటున్న పలు సమస్యల విషయమై ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పొనుకుల సుధాకర్ ఆధ్వర్యంలో సంఘం నాయకుల బృందం సోమవారం నేలకొండపల్లి ఎంఇవో రాములుకు వినతిపత్రంను అందచేసారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సితార్, రాజు, యాకూబ్, పవన్, శ్రీను, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి చర్యలు



**- జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్**

కొత్తగూడెం, జూలై 3 - ప్రభాతవార్త:
సమస్య పరిష్కారం కోరుతూ ప్రజలు ప్రజావాణిలో ఇచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీవోసీ కార్యాలయం సమావేశ మందిరంలో అన్ని శాఖల జిల్లా అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి సమస్యల ధరఖాస్తులు స్వీకరించి పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులకు ఎండార్స్ చేశారు. సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని వచ్చిన ధరఖాస్తులను అధికారులు పరిశీలించి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇల్లెందు మండలానికి చెందిన దైద శాంతకుమారి, భద్రాచలం మండలం మనుబోతుల కాలనీకి చెందిన 14 మంది, పాతకొత్తగూడెం ప్రాంతానికి చెందిన కుంపటి నాగరాజు, పాల్వంచ మండలం చంద్రాలగూడెం గ్రామానికి చెందిన వజ్జా చుక్కమ్మ, ఇల్లెందు మండలం 13వ నంబర్ బస్తీకి చెందిన కనకతార, అశ్వారావుపేట మండలం కోయరంగాపురం గ్రామానికి సర్పంచ్ గోవిందలు తమతమ ధరఖాస్తులను అందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కర్నాటి వెంకటేశ్వర్లు, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## దివ్యాంగులకు ప్రత్యేక విద్యాభోధన జరిగేలా చూస్తాం

**-ఏపీవో (జనరల్), ఇంచార్జ్ డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారి డేవిడ్‌రాజ్**

భద్రాచలం, ప్రభాతవార్త :
ప్రత్యేక వికాసం పాఠశాలలో చదువుతున్న చెవిటి, మూగ, దివ్యాంగుల పిల్లలకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించి వారికి ప్రత్యేకంగా విద్యాభోధన జరిగేలా చూస్తామని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి (జనరల్), ఇంచార్జ్ డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారి డేవిడ్‌రాజ్ అన్నారు. సోమవారం భద్రాచలంలోని ప్రభుత్వ గిరిజన వికాసం స్కూల్‌ను ఆయన సందర్శించారు. పాఠశాలలో చెవిటి, మూగ పిల్లలకు హియరింగ్ ఎయిడ్ ద్వారా ఉపాధ్యాయినీలు బోధించే విధానాన్ని, స్పీచ్ ట్రైనర్ ద్వారా విద్యార్థులు మాటలు ఇచ్చే విధానాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసిన అనంతరం మాట్లాడుతూ .. సౌండ్ ప్రూఫ్ వాల్స్‌కి తప్పనిసరిగా ఏసీ అవసరం ఉంటుందని, ఏసీని తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీకు ఆదేశించారు. అలాగే పాఠశాలల్లో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వర్షాకాలం నడుస్తున్నందున విషపూరితమైన క్రిమి కీటకాలు సంచరిస్తూ ఉంటాయని, పిల్లలు బటకు రాకుండా చూడాలని అన్నారు. పాఠశాలకు వాల్ పెయింటింగ్స్, టీవీ ప్లే మెటీరియల్ ఏర్పాటు చేయాలని ఈఈ ట్రైబల్ వెల్ఫేర్‌కు సూచిస్తూ దానికి సంబంధించిన ప్రతిపాదనలు వెంటనే సమర్పించాలని అన్నారు. వికాసం పాఠశాలలో పిల్లలకు ఏ అవసరం వచ్చిన వెంటనే మా దృష్టికి తీసుకుని రావాలని, పిల్లలు మాత్రం మాకు ఇది కావాలని అడగలేరని, మనమే పూర్తిగా వారిని అర్థం చేసుకుని వారికి కావాల్సిన వసతి సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏటీడీవో నర్సింగరావు, డీ.హరీష్, హెచ్.ఎం. కరుణకుమారి, ఉపాధ్యాయినీలు పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం



**-ప్రతి పల్లె అభివృద్దే ధ్యేయంగా ప్రభుత్వ పాలన**

**-మణుగూరు మండలంలో రూ.4.34 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ రేగా**

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 03 :
ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యమని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన సోమవారం మణుగూరు మండలంలో విస్తృతంగా పర్యటించి రూ.4.34 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన నిర్వహించారు. ఈ పర్యటనలో భాగంగా తొలుత ముత్యాలమ్మనగర్ పంచాయతీలోని సంతోష్‌నగర్ నందు రూ.1.34 కోట్ల వ్యయంతో రోడ్డు అభివృద్ధి పనులు, కొత్త ఆర్అండ్ఆర్ కాలనీలో రూ.1కోటి వ్యయంతో నిర్మించనున్న ఓవర్‌హెడ్ ట్యాంక్, పైపులైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన నిర్వహించారు. ఆతర్వాత వాగు మల్లారం గ్రామంలో రూ.1.27 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించే రోడ్డు అభివృద్ధి పనులకు భూమి పూజ నిర్వహించారు. అనంతరం రామానుజవరం గ్రామపంచాయతీలోని కొత్త ఆర్అండ్ఆర్ కాలనీలో రూ.72లక్షల వ్యయంతో నిర్మించనున్న ఓవర్‌హెడ్ ట్యాంక్, పైపులైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి మాట్లాడారు. రాష్ట్ర అభివృద్ధితోపాటు ప్రతి ఇంటికి సీఎం కేసీఆర్ నాయకత్వంలో సంక్షేమ అభివృద్ధి ఫలాలు అందుతున్నాయని అన్నారు. ప్రతి పల్లె అభివృద్దే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వ పాలన జరుగుతుందన్నారు. అన్ని రంగాల్లో రాష్ట్రం అభివృద్ధిలో దూసుకెళ్తుందని వ్యవసాయంతో పాటు విద్య, వైద్యం, ఉపాధి రంగాలకు ప్రాధాన్యత కల్పిస్తూ అన్ని వర్గాల మన్ననలు అందుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, ఎంపీపీ కారం విజయకుమారి, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, ఐటీడీఏ డీఈ ఎస్.రాములు, మిషన్ భగీరథ గ్రిడ్ ఈఈ సీహెచ్ నళిని, డీఈ పి.మహేందర్, ఇంట్రా డీఈ జీవీ బ్రహ్మదేవ్, ఎంపీవో వెంకటేశ్వర్లు, ఏఈలు గోపి ప్రశాంత్, అరుంధతి, ఐవీన్ ప్రసాద్, సర్పంచ్‌లు బచ్చల భారతి, కొమురం జంపేశ్వరీ, కారం ముత్తయ్య, మండల, పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు ముత్యం బాబు, అడపా అప్పారావు, బొలిశెట్టి నవీన్, రామిరెడ్డి, వెంకట్‌రెడ్డి, యాదగిరిగౌడ్, వట్టం రాంబాబు, ఎడ్ల శ్రీను, జావీద్ పాషా, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.







## ఘనంగా గురుపౌర్ణమి పర్వదిన వేడుకలు

**-అధిక సంఖ్యలో అన్నప్రసాదం స్వీకరించిన భక్తులు**

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :
భద్రాచలం జూనియర్ కళాశాల సెంటర్‌లోని శ్రీసాయిబాబా వారి మందిరంలో సోమవారం గురుపౌర్ణమి పర్వదినం అత్యంత ఘనంగా జరిగింది. ఉదయం బాబా వారికి పంచామృత అభిషేకం భక్తులందరిచే పాలతో అభిషేకం నిర్వహించారు. బాబావారికి స్వర్ణ ఆభరణాలు ధరింపచేసి నూతన వస్త్రాలు అలంకరించి హారతి పాడారు. శ్రీసాయిబాబా సేవా సమితి ఆలయ మాజీ అధ్యక్షులు మాగంటి సూర్యంగా వారి కుటుంబసభ్యులు, పెండెం మురళీమోహన్‌కృష్ణ, ఉడుముల వెంకటరెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు సాయి శివరామిరెడ్డి, నూకల వెంకట దివాకర్, అనురాధ, నలజాల వెంకటేశ్వరరావు, శ్రీలత, కొంజేటి శ్రీనివాసరావు, సంధ్య, పాలడుగు చైతన్యప్రసాద్, చంద్రిక, బండారు అశోక్, పల్లవి, రామా మెడికల్ భక్తుల విరాళాలు కలిపి 3వేల మందికి అన్నదానం చేర్పాటు చేశారు. భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ సాయిబాబా వారిని దర్శించుకున్నారు. అర్చకులు వారికి గోత్రనామాలతో అర్చన జరిపి ఆశీర్వచనం అందజేశారు. పెద్దసంఖ్యలో భక్తులు సాయిబాబా వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కొమ్మనాపల్లి ఆదినారాయణ, ఉపాధ్యక్షులు మాగంటి శ్రీనివాస్ వరప్రసాద్, కోశాధికారి కుంచాల రమేష్, సభ్యులు చారుగుళ్ళ సుబ్రహ్మణ్యం, గొర్ల వెంకటేశ్వరరావు, కొమ్మనపల్లి ఆదినారాయణ, మందరపు నాగరాజు, పాల్గొన్నారు.

## కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ఆశ్రమ పాఠశాలలు

**-విద్యార్థులకు సకల సౌకర్యాలు కల్పిస్తున్నాం**

**-ఏపీవో (జనరల్), ఇంచార్జ్ డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారి డేవిడ్‌రాజ్**

భద్రాచలం, ప్రభాతవార్త :



ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు పౌష్టికాహారమైన ఆహారంతో పాటు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో చక్కటి విద్యా భోధనతో పాటు, అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ఐటిడిఏ ఏపీవో (జనరల్) ఇంచార్జ్ డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారి డేవిడ్‌రాజ్ అన్నారు. సోమవారం పీఎంఆర్‌సీ కార్యాలయం కార్యాలయంలోని సమావేశ మందిరంలో గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు చక్కటి విద్యతో పాటు వారికి బ్యాగులు, బూట్లు, స్లిప్పర్స్, బాట కంపెనీ చెప్పులు, నైట్ డ్రస్సులు, డ్రాయర్‌లు, బనియన్లు, క్రీడాకారులకు ట్రాక్ సూట్లు, సరఫరా చేయుటకు తెలంగాణ జిల్లాలోని అనుభవజ్ఞులైన 12 ఏజెన్సీ దారుల టెండర్ ప్రక్రియను కమిటీ సభ్యుల సమక్షంలో ఆయన ప్రారంభించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 64 గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలు వసతి గృహాలలో చదువుతున్న గిరిజన విద్యార్థిని, విద్యార్థులకు చక్కటి విద్యాబోధనతో పాటు వారు శారీరకంగా, మానసికంగా ఎదగడానికి వారికి ఇష్టమైన క్రీడలలో పాల్గొన్నడానికి అన్ని రకాల వసతులు కల్పించడం కోసం టెండర్ల ద్వారా వివిధ వస్తువులను కొనుగోలు చేసి పాఠశాలలకు సరఫరా చేయడానికి అనుమతి ఇవ్వామని, శాంపిల్స్ ప్రకారం చూపిన వస్తువులను నాణ్యతగా ఉన్నవి, కమిటీ సభ్యులు పరిశీలించిన తరువాత ఎన్నుకోబడ్డవి మాత్రమే పాఠశాలకు తప్పనిసరిగా సరఫరా చేయాలని అన్నారు. ఏటీడీవోలు మీ పరిధిలోని పాఠశాలలకు ఈ యొక్క వస్తువులు నాణ్యతతో కూడినవి సరఫరా అయినవి .. లేనిది తెలుసుకుని, ప్రతిపాదనలు హెచ్ఎంల ద్వారా తెప్పించుకుని తనకు సమర్పించాలని అన్నారు. ప్రతి విద్యార్థిని, విద్యార్థులకు తప్పనిసరిగా ఈ యొక్క మెటీరియల్ అందరి దగ్గర ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీఎంవో రమణయ్య, ఏటీడీవో నర్సింహారావు, పర్యవేక్షకురాలు ప్రమీలబాయ్, జీసీసీ సిబ్బంది వీరభద్రస్వామి, డీడీ ట్రైబల్ వెల్ఫేర్ కార్యాలయం సిబ్బంది నారాయణ, వెంకటరమణ, ముబ్బు ప్రసాద్, ఏజెన్సీ దారులు పాల్గొన్నారు.